RNI NO. TELTEL/2022/83470
●manasakshi.in
# మనసాక్షి
మీకోసం
తెలుగు దినపత్రిక
ఎడిటర్: మల్లె నాగిరెడ్డి

## న్యూఢిల్లీలో పగ్గాలు బిజెపికే

అన్ని సర్వేల్లోనూ బిజెపికే మొగ్గు

ఎగ్జిట్ పోలస్ ప్రకటించిన ఆయా సంస్థలు

2లో





2లో

తప్పుల తడకగా బిసి కులగణన సర్వే

నల్గొండ | హైదరాబాద్ | సంపుటి : 3. సంచిక :143 | ఫిబ్రవరి 06 గురువారం 2025 | పేజీలు 8 | వెల: రూ. 1.00 | epaper.manasakshi.in



2లో..

## మళ్లీ అధికారం ఇక వైసిపిదే

30 ఏళ్లపాటు మనకుతిరుగు లేదు

కార్యకర్తలకు జగన్ భరోసా



2లో..

## రాజధాని ఢిల్లీలో ముగిసిన పోలింగ్

సాయంత్రం వరకు 57శాతం పోలింగ్ నమోదు

క్యూలో ఉన్నవారికి ఓటేసేలా చర్యలు

ఓటేసిన రాష్ట్రపతి ముర్ము సమా పలువురు ప్రముఖులు

# కుల గణనలో పాల్గొనని వాళ్లు మళ్లీ వివరాలు ఇవ్వొచ్చు

- కులగణన జరగకుండా కుట్రల ప్రచారాన్ని తిప్పి కొట్టిన ప్రజలు
- కులగణన సర్వే చేసిన అధికార యంత్రాంగానికి అభినందనలు
- కులగణనకు సహకరించిన ప్రజలకు, మీడియాకు కృతజ్ఞతలు
- దేశం యావత్తూ తెలంగాణ వైపు చూస్తోందన్న భట్టి



**హైదరాబాద్: ,మనసాక్షి:**కులగణన సర్వే విజయవంతంగా పూర్తి చేసి అసెంబ్లీలో ప్రవేశపెట్టడం తో దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తున్నదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సామాజిక న్యాయం అమలుకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజా ప్రభుత్వం నిర్వహించిన కుల గణన సర్వే సమాచారాన్ని ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాలకు, సామాజిక పరంగా తీసుకునే నిర్ణయాలకు తప్పనిసరిగా వాడుకుంటామని స్పష్టం చేశారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడారు. రాష్ట్రంలో కుల గణన సర్వే జరుగొద్దని కుట్ర దారులు తప్పుడు ప్రచారం చేసి సర్వేలో పాల్గొనద్దని పిలుపు ఇచ్చినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం ఆలోచనను అర్థం చేసుకొని సర్వే విజయవంతం కావడానికి ప్రజలు సహకరించి దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టారన్నారు. కొన్ని దశాబ్దాలుగా కొన్ని వర్గాల ప్రజలు ఎదురు చూస్తున్న కుల గణన సర్వే పూర్తి చేసి చట్టసభలో ప్రవేశపెట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు. కులగణన చాలా పారదర్శకంగా, శాస్త్రీయంగా జరిగిందని వివరించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చడానికి కుల గణన సర్వే మొదలుపెట్టడానికి సుదీర్ఘంగా కసరత్తు చేశామని వివరించారు. 4 ఫిబ్రవరి 2024 న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కోసం క్యాబినెట్ నిర్ణయం తీసుకుందని, 16 ఫిబ్రవరి 2024న అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేశామన్నారు. 10 అక్టోబర్ 2024 న సర్వే కోసం జీవో విడుదల చేశామన్నారు. సర్వే పర్యవేక్షణకు సీనియర్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అధ్యక్షతన 19 అక్టోబర్ 2024 న సబ్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాను 150 కుటుంబాలతో కూడిన ఎన్యూమరేషన్ బ్లాక్ గా విభజించి తద్వారా 94,261 బ్లాక్ లను ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా, 03, 889 ఎన్యుమరేటర్లు మరియు సూపర్వైజర్లను నియమించి వారికి శిక్షణ ఇచ్చి నిరంతరం ఈ పక్రియ విజయవంతంగా పూర్తి కావడం కోసం జిల్లా అడిషనల్ కలెక్టర్లను నోడల్ అధికారిగా నియామకం చేసి, జిల్లా కలెక్టర్ల నిరంతరం పర్యవేక్షణ చేసే విధంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మానిటరింగ్ చేసి పకడ్బందీగా సర్వే పూర్తి చేశామని వివరించారు. సర్వే రాష్ట్రంలోని ప్రజల వివిధ రకాల స్థితిగతులపై ఫుల్ బాడీ చెకప్, ఒక ఎక్సరే లాంటిద న్నారు. వెనుకబడిన వర్గాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో ఉందని ఈ సర్వే స్పష్టం చేస్తుందన్నారు. గత కులగణన సర్వేలో పాల్గొనని వారు ఇప్పుడు ఆసక్తి కనబరిచి సమాచారం ఇస్తే తీసుకునేందుకు ప్రభుత్వ సిద్ధంగా ఉన్నదని వెల్లడించారు. ఈ కులగణన సర్వే దశాబ్దాలుగా ప్రజలు ఎదురుచూస్తున్న సమస్యల పరిష్కార మార్గం చూపించే పక్రియగా ఉపయోగప డుతుందన్నారు. మరి కొద్ది రోజుల్లోనే మీడియా మిత్రుల సమావేశం నిర్వహించి కుల గణన సర్వేకు సంబంధించిన అంశాలను డిటైల్డ్ గా ప్రజెంటేషన్ చేసి ప్రజల ముందు ఉంచుతామన్నారు. సర్వే సక్సెస్ కావడానికి మెండుగా సహకరించిన ప్రజలకు,

మీడియా మిత్రులకు, శాస్త్రీయంగా సర్వే చేసిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మీడియా సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ ఉన్నారు.



2లో..

కుంభమేళాకు పోటెత్తుతున్న

## భక్తజనం

పుణ్యస్నానం ఆచరించిన ప్రధాని మోదీ

# మళ్లీ స్పీడ్‌పెంచిన హైడ్రా

ఔటర్‌రింగ్ రోడ్డు వద్ద ప్రహరీల కూల్చివేత



**హైదరాబాద్:** ,మనసాక్షి:కొద్ది రోజులుగా దూకుడు తగ్గించిన హైడ్రా మళ్లీ రంగంలోకి దిగింది. బుధవారం శంషాబాద్ వద్ద ఔటర్ రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్డు పక్కన ప్రహరీ గోడలను హైడ్రా అధికారులు కూల్చివేశారు. సర్వే నంబర్లు 601, 602 లో చేపట్టిన ప్రహరీ గోడను తెల్లవారుజామున కూల్చివేశారు. వివాదాస్పద రోడ్డు స్థలం విషయంలో ఫిర్యాదులు రావడంతో కూల్చివేశారు. అయితే తమ పట్టా భూమిలో తాము నిర్మించుకున్న ప్రహరీ గోడను హైడ్రా అధికారులు ఎలాంటి నోటీసు ఇవ్వకుండా కూల్చివేసారని బాధితులు మండిపడుతున్నారు. హైడ్రా అధికారుల తీరుపై న్యాయపోరాటం చేస్తామని బాధితులు ప్రకటించారు. కాగా నిర్మాణరంగ, ఇతర వ్యర్థాల అక్రమ డంపింగ్‌పై కఠినంగా వ్యవహరించాలని హైడ్రా నిర్ణయించింది. చెరువులు, నాలాలు, ఖాళీ స్థలాల్లో వ్యర్థాలు పోసే వాహనాలపై సంస్థ బృందాలు ప్రత్యేక నిఘా పెట్టాయి.

# బిసి కులగణన సర్వే తప్పల తడక



2లో

పార్లమెంట్ వేదికగా అబద్దాలు చెప్పిన రాహుల్ అందుకు వెంటనే క్షమాపణలు చెప్పాలి రాహుల్‌కు లేఖ రాసిన కెటిఆర్..

పదేళ్లలో అగ్రవర్ణాల జనాభా పెరిగి, బీసీల జనాభా తగ్గడం ఎలా సాధ్యమో చెప్పగలరా? రాహుల్ గాంధీ అంటూ కేటీఆర్ ప్రశ్నించారు. వెనకబడిన వర్గాల భవిష్యత్తును నిర్దేశిరచే కీలకమైన కోటాను తప్పల కుప్పగా తయారు చేయడం, కాంగ్రెస్ పార్టీకి బీసీల పట్ల ఉన్న నిలువెత్తు నిర్లక్ష్యానికి అద్దంపడుతోందని అన్నారు. తప్పడు లెక్కల వల్ల రానున్న రోజుల్లో ఉద్యోగ, రాజకీయ అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉందని బీసీ బిడ్డలు ఆందోళన వ్యక్తం చేస్తుంటే, వాస్తవాలు తెలుసుకోకుండా రాహుల్ గాంధీ మాట్లాడటం దారుణమన్నారు. బీసీలకు తీవ్ర అన్యాయం చేసే ఈ ఫెయిల్యూర్ మోడల్‌ను దేశవ్యాప్తంగా అమలు చేయాలని పార్లమెంట్‌లో రాహుల్ కోరడం మరో విడ్డూరమని అన్నారు.



2లో

# హైబ్రీడ్ అన్యూటీ మోడ్ రోడ్ల నిర్మాణంలో వేగం పెంచాలి


- హ్యామ్ రోడ్ల నిర్మాణంలో కన్సల్టెంట్లను గుర్తించండి
- 15 ఏళ్లపాటు కంట్రాక్టర్లే మెయింటెన్ చేసేలా ఒప్పందం
- అధికారులతో ఉన్నతస్థాయి సమీక్షలో మంత్రి కోమటిరెడ్డి

ప్రజాధనంతో నిర్మిస్తున్న రహదారుల నిర్మాణంలో ఎక్కడా రాజీలేదని.. నాణ్యతలేని పనులు చేస్తే వెంటనే పనులను రద్దు చేస్తామని కోమటిరెడ్డి హెచ్చరించారు. హ్యామ్ రోడ్ల నిర్మాణాలకు సమయం కావాలని అడిగిన కన్‌స్టలెంట్ల అభిప్రాయాలను తోసిపుచ్చారు. ప్రజలు ఇబ్బందులు పడుతుంటే.. సంవత్సరం సమయం తీసుకుంటే ప్రమాదాల్లో చనిపోతే ఏవరు బాధ్యత వహిస్తారని మంత్రి నిలదీసారు.

## కుంభమేళాకు పోటెత్తుతున్న భక్తజనం

**ప్రయాగ్‌రాజ్:** అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహాకుంభ మేళా ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోంది. ప్రతిరోజూ కోట్లాది మంది వచ్చి పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. మౌని అమావాస్య రోజు జరిగిన దుర్ఘటన తప్ప అన్ని రోజులు సజావుగా సాగుతున్నాయి. తాజాగా ప్రధాని మోడీ కూడా బుధవారం పుణ్యస్నానం ఆచరించారు. భీష్మ అష్టమి సందర్భంగా ఆయన ప్రయాజ్ రాజ్ వచ్చి త్రివేణి సంగంలో స్నానమాచరించి, సూర్యుడికి తర్పణం వదిలారు. సరిగ్గా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల వేళ.. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉత్తర్‌ప్రదేశ్ ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాకు ప్రధాని మోదీ హాజరయ్యారు.ప్రయాగ్‌రాజ్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్న ప్రధాని మోదీ అక్కడి నుంచి అరైల్ ఘాట్‌కు వెళ్లారు. అరైల్ ఘాట్ నుంచి బోటులో ప్రయాణించి మహా కుంభమేళా జరుగుతున్న ప్రాంతానికి చేరుకున్నారు. అనంతరం గంగా, యమునా, సరస్వతి త్రివేణి సంగమంలో ప్రధాని మోదీ పుణ్యస్నానం ఆచరించారు. తిరిగి బోటులో ఆ ప్రాంతం నుంచి అరైల్ ఘాట్‌కు చేరుకున్నారు. ఆ తర్వాత అరైల్ ఘాట్ నుంచి ప్రయాగ్‌రాజ్ ఎయిర్‌పోర్టుకు చేరుకుని.. అక్కడి నుంచి తిరిగి ఢిల్లీ బయల్దేరుతారు. మోదీ పర్యటన నేపథ్యంలో ప్రయాగ్‌రాజ్ నగరంతోపాటు కుంభమేళా దగ్గర భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. ఇక జనవరి 13న ప్రారంభమైన మహాకుంభమేళా ఈ నెల 26న మహా శివరాత్రి రోజున ముగియనుంది. ప్రయాగ్‌రాజ్ మహాకుంభమేళాలో పుణ్యస్నానాలు చేసేందుకు త్రివేణి సంగమానికి పోటెత్తారు భక్తులు. ప్రయాగ్‌రాజ్ ఘాట్లన్నీ భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ఇప్పటి వరకు 38కోట్ల మంది కుంభమేళాకు వచ్చినట్లు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తెలిపింది. సామాన్యులతోపాటు అనేక మంది ప్రముఖులు కూడా ఈ కుంభమేళాకు హాజరవుతున్నారు.

# ఢిల్లీ పర్యటనలో బిజీగా మంత్రి లోకేశ్



న్యూఢిల్లీ:రాష్ట్రంలో ఐటీ అభివృద్ధికి అండగా ఉండాలని కేంద్ర మంత్రులను కోరినట్టు ఏపీ ఐటీశాఖమంత్రి నారా లోకేశ్ తెలిపారు. దిల్లీలో పలువురు కేంద్రమంత్రులను కలిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 'ఏపీలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గురించి కేంద్ర మంత్రులకు వివరించారు. వివిధ శాఖల మంత్రులతో ఆయా సమస్యలపై చర్చించా. విద్యాసంస్థల్లో మౌలిక వసతుల కల్పనకు సాయం చేయాలనికోరు. రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రాజెక్టులపై రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్ ఆరా తీశారు. కేంద్రం నుంచి రావాల్సిన బిల్లులు త్వరగా ఇవ్వాలని కోరా. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ప్యాకేజీ ఇచ్చిన కేంద్రానికి కృతజ్ఞతలు తెలిపారు.. 20లక్షల ఉద్యోగాలు ఇస్తామనే హామీకి కట్టుబడి ఉన్నాం. రాష్ట్రంలో ఐటీ సేవలు, గ్రీన్ హైడ్రోజన్, రెన్యువబుల్ ఎనర్జీ విస్తరిస్తాం అని వివరించారు. ఇకపోతే కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌తో ఢిల్లీలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో అభివృద్ధి కార్యాచరణలు, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చేపట్టిన కార్యక్రమాలను రాజ్ నాథ్ సింగ్‌కి వివరించారు. డిఫెన్స్ రంగం పరికరాల తయారీలో పెద్ద ఎత్తున పెట్టుబడులు, ఉద్యోగ అవకాశాలు వస్తున్న నేపథ్యంలో కొన్ని యూనిట్లు ఏపికి వచ్చేలా సహకరించాలని కోరారు. కేంద్రం అందించిన సహకారంతో రాష్ట్ర రాజధాని అమరావతి పనుల పురోగతి, పోలవరం పనులు సాగుతున్న తీరును రాజ్ నాథ్‌కి తెలిపారు. ఈ భేటీకి కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని, శ్రీనివాస వర్మ, లావు శ్రీకృష్ణ దేవరాయలతో పాటు మరి కొందరు కేంద్ర మంత్రులు హాజరయ్యారు. ఈ భేటీలో మంత్రి లోకేష్, గత ప్రభుత్వాన్ని ఉద్దేశించి పలు అంశాలను కూడా ప్రస్తావించారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అస్తవ్యస్తంగా మార్చిందని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం అభివృద్ధి పనులను దశలవారీగా ముందుకు తీసుకువెళ్తుంద న్నారు. గత ప్రభుత్వ హైడ్రోజన్ విధానాల వల్ల రాష్ట్రం రూ. 10 లక్షల కోట్ల అప్పులలో చిక్కుకుపోయిందన్నారు. కానీ ఇప్పుడు కేంద్రం రాష్ట్రానికి ఆక్సిజన్ అందిస్తోందని లోకేష్ అన్నారు. రాష్ట్ర అభివృద్ధి విషయంలో కేంద్రం సహకారాన్ని అందిస్తున్నందుకు మంత్రి లోకేష్ కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రధాని మోదీ వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా ఏపీని అభివృద్ధి బాటలో నడిపించేందుకు కూటమి ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తోందని మంత్రి రాజ్ నాథ్ సింగ్‌కు వివరించారు. ఈ భేటీ అనంతరం రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్, రాష్ట్ర అభివృద్ధి కోసం అవసరమైన సహాయాన్ని ఇస్తామని లోకేష్‌కు హామీ ఇచ్చారు. మరోవైపు మంత్రి నారా లోకేష్ గూగుల్ క్లౌడ్ ఎండీ బిక్రమ్ సింగ్, కంట్రీ డైరెక్టర్ ఆశిష్‌తో విశాఖపట్నంలో గూగుల్ క్లౌడ్ ఏర్పాటుపై చర్చించేందుకు ఈరోజు ఉదయం ఢిల్లీలో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో గూగుల్ క్లౌడ్ సంస్థ విశాఖపట్నంలో డేటా సిటీ ఏర్పాటుకు సంబంధించిన కీలక అంశాలు చర్చకు వచ్చాయి. మంత్రి లోకేష్ ప్రభుత్వం తరపున గూగుల్ క్లౌడ్‌కు అవసరమైన అనుమతులు, భూ కేటాయింపులు,

త్వరితగతిన నిర్ణయాలు తీసుకుంటామని స్పష్టం చేశారు. దీనికోసం

ఏపీ ఎకనమిక్ డెవలప్ మెంట్ బోర్డు ఇప్పటికే చురుగ్గా పనిచేస్తోందని చెప్పారు. ఈ క్రమంలో విశాఖపట్నంలో గూగుల్ క్లౌడ్ డేటా సిటీ ఏర్పాటుకు సంబంధించి, కంపెనీ తక్షణమే ప్రాజెక్టును వేగవంతంగా అమలు చేయాలని ఆయన కోరారు. ఈ ప్రాజెక్ట్ పూర్తైతే విశాఖపట్నం ఐటీ రంగంలో కొత్త దిశలో దూసుకెళ్తుందని, తద్వారా రాష్ట్రంలో ఆర్థిక అభివృద్ధికి దోహదపడతుందని లోకేష్ ఆశాభావం వ్యక్తం చేశారు. దేవాలయాల్లో ఇతర మతాచారాలు పాటించేవారిని తప్పించడం సాధారణమనని అన్నారు. రాష్ట్రాభివృద్ధిలో భాగంగా పలువురిని కలుస్తాం. ఫీడ్ బ్యాంక్ తీసుకునేందుకే ప్రశాంత్ కిశోర్‌ను కలిశా. ఐదేళ్ల వైకాపా పాలనలో విద్యావ్యవస్థ దారుణంగా దెబ్బతింది. వైకాపా పాలనలో

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలు తగ్గారు. ఐదేళ్లలో 45 లక్షల నుంచి 32 లక్షలకు పిల్లలు తగ్గిపోయారు' అని లోకేశ్ వివరించారు.

## రాజధాని ఢిల్లీలో ముగిసిన పోలింగ్

**న్యూఢిల్లీ:** దేశరాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసింది..సాయంత్రం 6 గంటలకు పోలింగ్ ముగిసే సమయానికి క్యూలో ఉన్నవారికి ఓటు వేసేందుకు అనుమతించారు. బుధవారం సాయంత్రం 5 గంటలకు వరకు 57 శాతం పోలింగ్ నమోదు అయినట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. పోలింగ్ సందర్భంగా ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో ఉద్రికత్త నెలకొంది.. ప్రధాన ప్రత్యర్థులు అయిన ఆప్, బీజేపీ పార్టీల నేతలు రిగ్గింగ్ జరిగిందంటూ ఆరోపణలు చేశారు. సీలంపూర్, జంగ్ పురాలో, చిరాగ్ ఢిల్లీలో పలు పోలింగ్ కేంద్రాల వద్ద గందరగోళ వాతావరణం ఏర్పడింది. కొన్ని చోట్ల ఇరు పార్టీల కార్యకర్తల మధ్య ఘర్షణ జరిగినట్లు తెలుస్తోంది. ఈశాన్య ఢిల్లీలో అత్యధికంగా 52.73 శాతం పోలింగ్ నమోదైంది. న్యూఢిల్లీ జిల్లాలో అత్యల్పంగా 43.1 శాతం పోలింగ్ నమోదైంది. ఈశాన్య ఢిల్లీలోని బాబర్‌పూర్ నియోజకవర్గంలో 51.74 శాతం పోలింగ్ నమోదు కాగా..మధ్య ఢిల్లీలోని కరోల్ బాగ్ నియోజకవర్గంలో మధ్యాహ్నం 3 గంటల వరకు 39 శాతం పోలింగ్ నమోదైందని ఎన్నికల సంఘం తెలిపింది. ఉదయం ఏడు గంటలకు మొదలైన ఓటింగ్ ప్రక్రియ 6గంటలకు ముగిసింది. సాయంత్రం

రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్, కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ, దిల్లీ సీఎం ఆతిశీ, కేంద్ర మంత్రి జై శంకర్ సహా పలువురు ప్రముఖులు తొలి గంటల్లోనే తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కేజ్రీవాల్ కుటుంబంతో వచ్చి ఓటేశారు. ఈ అసెంబ్లీ ఎన్నికలతో పాటు తమిళనాడులోని ఈరోడ్(ఈస్ట్), ఉత్తర్‌ప్రదేశ్‌లోని మిల్కిపూర్‌లో ఉప ఎన్నికలు జరిగాయి. ఈరోడ్ ఈస్ట్ ఎమ్మెల్యే ఈవీకేఎస్ ఇళంగోవన్ మృతి చెందడంతో అక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది. అయోధ్య జిల్లాలోని మిల్కిపూర్‌లో ఉప ఎన్నికను సమాజ్‌వాదీ పార్టీ, భాజపా ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి.

# న్యూఢిల్లీలో పగ్గాలు బిజెపికే



న్యూఢిల్లీ: న్యూఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిచడంతో ఆయా సంస్థలు తమ ఎగ్జిట్ పోల్స్ విడుదల చేశాయి. ఢిల్లీ ఓటరు.. బీజేపీకి పట్టం కట్టినట్లు దాదాపు అన్ని సర్వేల్లో స్పష్టమైనట్లు ఈ ఎగ్జిట్ పోల్స్ ద్వారా వెల్లడవుతోంది. అయితే కేకే సర్వే మాత్రం ఆమ్ ఆద్మీ పార్టీ ఢిల్లీలో మళ్లీ వరుసగా అధికారాన్ని చేపడుతోందంటూ తన సర్వేలో స్పష్టం చేసింది. కానీ చాణక్య స్ట్రాటజీస్, పీపుల్స్ పల్స్, రిపబ్లిక్ పి మార్క్ మాత్రం బీజేపీదే హస్తిన పీఠమని వెల్లడించింది. 70 స్థానాలున్న ఢిల్లీ అసెంబ్లీకి ఒకే విడతలో పోలింగ్ జరిగింది. ఇప్పటి వరకు 58.20 మేర పోలింగ్ శాతం నమోదయింది. అలాగే పోలింగ్ కేంద్రం వద్ద క్యూలైన్లలో ఉన్న వారికి ఓటు హక్కు వినియోగించుకొనే అవకాశాన్ని ఎన్నికల సంఘం అధికారులు కల్పించారు. పీపుల్స్ పల్స్-కొడిమో సంస్థల సంయుక్త ఎగ్జిట్‌పోల్ సర్వే ప్రకారం.. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో బీజేపీ జెండా ఎగరనుందని స్పష్టం చేసింది. ఈ సర్వేలో బీజేపీ 51-60, ఆప్ 10-19, కాంగ్రెస్‌తోపాటు ఇతరులకు చోటు దక్కదని స్పష్టం చేసింది. అయితే ఢిల్లీలోని మహిళా ఓటర్లు మాత్రం ఆమ్ ఆద్మీ పార్టీకి జైకొట్టినట్లు పీపుల్స్ పల్స్ కొడిమో వెల్లడించింది. చాణక్య స్ట్రాటజీస్: బీజేపీ 39 నుంచి 44 స్థానాలు, ఆప్ 25 నుంచి 28 స్థానాలు, కాంగ్రెస్ పార్టీ 2 నుంచి 3 స్థానాలు, పీపుల్స్ పల్స్: బీజేపీ 51 నుంచి 60, ఆప్ 10 నుంచి 19 స్థానాలు, కేకే సర్వేలో మాత్రం ఆప్ 39, బీజేపీ 22, రిపబ్లిక్ పిమార్క్: బీజేపీ 39 నుంచి 49, ఆప్ 21 నుంచి 31, కాంగ్రెస్ పార్టీ 1స్థానం గెలుస్తాయని వెల్లడించింది. సర్వే ప్రకారం పోటీ ఆప్, బిజెపిల మధ్యే సాగింది. కాంగ్రెస్ ఎక్కడా గట్టి పోటీ ఇవ్వలేదని తేలిపోయింది.

# దేశరాజధాని ఢిల్లీలో ఓట్ల పండుగ

**న్యూఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీలో నేడు అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ప్రజాస్వామ్య పండుగలో ప్రజలు పాల్గొనాలని ప్రధాని మోడీ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. 'ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని స్థానాలకు ఒకేరోజు బుధవారం ఓటింగ్ జరుగుతోంది. ఈ ప్రజాస్వామ్య పండుగలో ఉత్సాహంతో పాల్గొని తమ విలువైన ఓటును వేయాలని నేను ఓటర్లను కోరుతున్నాను. ఈ ఎన్నికల్లో తొలిసారి ఓటు వేయనున్న యువతీయువకులకు శుభాకాంక్షలు. ఫస్ట్ ఓట్ దెన్ రీఫ్రెష్‌మెంట్' అని మోడీ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.

ఒకే విడతలో జరగనున్న 70 శాసనసభ స్థానాలకు సాయంత్రం ఆరు వరకూ ఓటింగ్ జరగనుంది.ఈ ప్రజాస్వామ్య పండుగలో అందరూ భాగస్వాములు కావాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఇదిలా ఉండగా, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ బుధవారం ఆమ్ ఆద్మీ పార్టీని లక్ష్యంగా చేసుకున్నారు. ఓ పక్క స్వచ్ఛమైన రాజకీయాల గురించి మాట్లాడుతూ అతిపెద్ద కుంభకోణం ఎవరు చేశారో ఓటు వేసేటప్పుడు ఢిల్లీ ప్రజలు గుర్తుంచుకోవాలని ఆయన అన్నారు. తమ పార్టీకి ఓటు వేయడం ద్వారా ప్రజల హక్కులు తిరిగి పొందుతారని, రాజ్యాంగం బలోపేతం అయ్యి ఢిల్లీ మళ్లీ ప్రగతి పథంలో పయనిస్తుందని

రాహుల్ అన్నారు. న్యూఢిల్లీ అసెంబ్లీ నియోజకవర్గంలోని నిర్మాణ్ భవన్ పోలింగ్ కేంద్రంలో ఉదయం కాంగ్రెస్ నాయకుడు ఓటు వేశారు. 'నా ప్రియమైన ఢిల్లీ సోదర సోదరీమణులారా' అని సంబోదిస్తూ రాహుల్ గాంధీ ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఢిల్లీ ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. 'మీరందరూ ఈరోజే వెళ్లి ఓటు వేయమని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. కాంగ్రెస్‌కు వేసే ప్రతి ఓటు మీ హక్కులను కాపాడుతుంది. రాజ్యాంగాన్ని బలోపేతం చేసి ఢిల్లీని తిరిగి పురోగతి మార్గంలో నడిపిస్తుంది. ఓటు వేసేటప్పుడు, కలుషితమైన గాలి, మురికి నీరు, చెడిపోయిన రోడ్లకు ఎవరు బాధ్యులో గుర్తుంచుకోండి. స్వచ్ఛమైన రాజకీయాలు చేయడం గురించి మాట్లాడుకుంటూ ఢిల్లీలో అతిపెద్ద కుంభకోణానికి పాల్పడింది ఎవరు? అనేది గుర్తుంచుకోండి' అని తెలిపారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు 13,766 పోలింగ్ కేంద్రాలలో ఓటింగ్ పోలింగ్ ప్రశాంతంగా ప్రారంభం అయ్యింది. 70 నియోజకవర్గాల్లో వివిధ పార్టీల 699 మంది అభ్యర్థుల పోటీపడుతున్నారు. ఈ నేతల భవితవ్యాన్ని ఢిల్లీ ఓటర్లు తేల్చనున్నారు. అధికార ఆమ్ ఆద్మీ పార్టీ హ్యాట్రిక్ కొట్టాలని ఉవ్విళ్లూరుతోంది. పాలనా రికార్డు, సంక్షేమ పథకాలే ఆధారంగా వరుసగా మూడవసారి అధికారంలోకి రావాలని ఆశిస్తోంది.

## మళ్లీ అధికారం ఇక వైసిపిదే

**అమరావతి:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బతుకుతోందని.. ఈ రాష్ట్రాన్ని 30 ఏళ్ల పాటు ఏలుతోందని ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ జోస్యం చెప్పారు. వచ్చేది వైసిపియేనని, అందరూ ధైర్యంగా ఉండాలన్నారు. అయితే పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బెదిరిస్తారు.. దొంగ కేసులు పెడతారు.. అలాగే జైల్లో సైతం పెడతారని.. అయినా రెట్టించిన ఉత్సాహంతో పని చేస్తామని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ స్పష్టం చేశారు. మీకు మంచి చేసిన వారినీ.. అలాగే చెడు చేసిన వారినీ.. ఇద్దరినీ గుర్తుపెట్టుకొండంటూ పార్టీ శ్రేణులకు ఈ సందర్భంగా వైఎస్ జగన్ కీలక సూచన చేశారు. బుధవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో విజయవాడ నగరపాలక సంస్థలోని వైసీపీ కార్పొరేటర్లతోపాటు ముఖ్య నాయకులతో మాజీ సీఎం వైఎస్ జగన్ సమావేశమయ్యారు. ఒక్కటే గుర్తు పెట్టుకొండంటూ పార్టీ కేడర్‌కు ఆయన కీలక సూచనలు చేశారు. ఈ జగన్ 2.0 వేరుగా ఉంటుందన్నారు. ఈసారి కార్యకర్తల కోసం జగన్ ఏం చేస్తాడో చూపిస్తాని తెలిపారు. గతంలో పార్టీ శ్రేణులకు అధిక ప్రాధాన్యత ఇవ్వ లేకపోయానని చెప్పారు.

అయితే పార్టీలోని కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన వారిని ఎవరిని వదిలిపెట్టమని వైఎస్ జగన్ హెచ్చరించారు. అక్రమ కేసులు పెట్టిన వారిపై ప్రైవేట్ కేసులు వేస్తామని స్పష్టం చేశారు. వారిని చట్టం ముందు నిలబెడతాంటూ వారికి వైఎస్ జగన్ భరోసా కల్పించారు. గత జగన్ ప్రభుత్వ హాయంలో కార్యకర్తలకు అంత గొప్పగా చేయ లేక పోయిండవచ్చు.. కానీ ప్రతి పథకం, ప్రతి విషయంలో మొట్టమొదటిగా ప్రజలే గుర్తుకు వచ్చారని.. వారి కోసమే తాను తాపత్రయపడ్డానని ఈ సందర్భంగా ఆయన వివరించారు. వారి కోసమే తన టైం కేటాయించానని.. ప్రజల కోసమే అడుగులు వేశానన్నారు. అయితే ప్రస్తుతం సీఎం చంద్రబాబు.. మన కార్యకర్తలను పెడుతున్న ఇబ్బందులు చూశానన్నారు. అలాగే కార్యకర్తల బాధలను సైతం గమనించానని చెప్పారు. వారి అవస్థలను సైతం చూశానని..

వీళ్ల కోసం అండగా ఉంటాడని ఈ సందర్భంగా వైఎస్ జగన్ స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వ హయాంలో ప్రతి నియోజకవర్గంలో పేకాట

క్లబ్‌లు నడుపుతున్నారన్నారు. మొన్నటి ఎన్నికల్లో కూటమి 164 స్థానాలను కైవసం చేసుకుంది. ఇక వైసీపీ కేవలం 11 సీట్లకు పరిమితమైంది. దీంతో ఆ పార్టీకి ప్రతిపక్ష హోదా సైతం దక్కలేదు. అయినా తమ పార్టీకి ప్రతిపక్ష హోదా కల్పించాలంటూ స్పీకర్‌కు లేఖ రాశారు. సంఖ్య బలం లేకుండా ఆ హోదా ఇవ్వడం సాధ్యం కాదంటూ ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో తనకు ప్రతిపక్ష నాయకుడి హోదా కేటాయించే వరకు తనతోపాటు తన పార్టీ ఎమ్మెల్యేలు ఎవరు అసెంబ్లీలో అడుగు పెట్టమని వైఎస్ జగన్ కీలక ప్రకటన చేశారు. అంతేకాదు.. తనకు ప్రతిపక్ష నాయకుడి హోదా కేటాయించాలంటూ వైఎస్ జగన్.. ఏపీ హైకోర్టును ఆశ్రయించిన విషయం విదితమే. ఇక 2019 ఎన్నికల్లో వైసీపీ 151 అసెంబ్లీ స్థానాలను గెలుచుకొంది. దీంతో వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్.. అసెంబ్లీలో మూడు రాజధానుల ప్రకటన చేశారు. అదీకూడా ప్రతిపక్ష నేతగా రాజధాని అమరావతికి మద్దతు ప్రకటించిన ఆయన.. సీఎం కాగానే మాటతప్పి మడం తిప్పేశారు.

## ప్రజలపై భారం వేయలేమన్న బాబు నిర్ణయం సమర్థనీయం

**విజయవాడ:** 'ప్రపంచం మారుతుంది-చంద్రబాబు కూడా మారాలని, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. ప్రజలు చాలా ఇబ్బందుల్లో ఉన్నారనీ, వారిపై ఎలాంటి భారాలను వేయలేమని ఏపీ సీఎం చంద్రబాబు చెప్పడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. రాష్ట్రాన్ని వాడుకున్న జాతీయ, అంతర్జాతీయ కంపెనీలపై ట్యాక్సులను వేయాలని డిమాండ్ చేశారు. అప్పుడు రాష్ట్రానికి బోలెడంత ఆదాయం వస్తుందన్నారు. ప్రభుత్వ రంగాన్ని బలపరుచుకోవాలన్నారు. బుధవారం ఉదయం విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ ..పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్‌కు ముందుగా వచ్చిన ఆర్థిక సర్వే .. ప్రజల ఆర్థిక శక్తి పడిపోతుందని, ప్రజలిక భారాలను భరించగలిగే స్థితిలో లేరని తెలిపిందన్నారు. ప్రజలు అప్పుల్లో ఉన్నారని, వారిక భారాలను భరించలేరన్న విషయాన్ని పార్లమెంటులో బ్జడెట్‌ను ప్రవేశపెట్టక ముందే చంద్రబాబు గుర్తించి ఉంటే బాగుండేదన్నారు. ప్రస్తుతం భారతదేశంలో పెట్టుబడులన్నీ వెనక్కు వెళ్లిపోతున్నాయన్నారు. షేరు మార్కెట్లు తగ్గిపోతున్నాయని అన్నారు. అంతర్జాతీయ ఆర్థిక మాంద్యపు ప్రభావం నేడు భారతదేశంపై పడుతుందన్నారు. భారతదేశం అంతర్జాతీయ మార్కెట్‌లోకి వెళ్లి బ్రహ్మాండమైన అభివృద్ధిని సాధిస్తుందని, 8 శాతం అభివృద్ధి సాధిస్తామని మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పిన మాటలన్నీ భోగస్సేనన్నారు. కేవలం కార్పొరేట్ శక్తులకు బలాన్నివ్వడం కోసం చెబుతున్న మాటలే తప్ప ఎలాంటి వాస్తవం లేదన్న విషయాన్ని ఆర్థిక సర్వే తేటతెల్లం చేసిందని వివరించారు. ఇప్పుడు ప్రజలపై ఇక అదనపు భారాలు వేయలేమని చంద్రబాబు చెప్పారని, అయితే ప్రజలు అప్పుల భారాల్లో ఉన్నారని, అదనపు భారాలను భరించలేరని వామపక్షాలు ముందుగానే గత నవంబర్ నెలలోనే చెప్పినట్లు శ్రీనివాసరావు గుర్తు చేశారు. కానీ ఆ రోజుల్లో చంద్రబాబు మాట్లాడుతూ ? మామూలు స్టేట్ రోడ్లకు కూడా ట్యాక్స్ వేయాలని అన్నారని గుర్తు చేశారు. ఖజానా ఖాళీగా ఉందని, ఒక శాతం జిఎస్‌టి పెంచుతామని వీటన్నిటిపై సెంట్రల్‌కు ప్రతిపాదన కూడా వారు పంపారని గుర్తు చేశారు. ప్రభుత్వ ఖజానానే ఖాళీగా ఉన్నప్పుడు? ప్రజల ఖజానా ఏమైనా నిండుగా ఉందా ? అని ప్రశ్నించారు.

ట్రూఅప్ ఛార్జీల పేరుతో ప్రజలపై విద్యుత్ భారాలు పెంచుతున్నారని, చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ప్రజలపై భారం మోపారని విమర్శించారు. గతంలో ఎన్నడూ ఇలా వరుసగా 3 సార్లు జనాలపై ఇలా ట్రూఅప్ ఛార్జీలను వేయలేదని చెప్పారు. ప్రజలు అప్పుల్లో ఉన్నారని, ట్రూ అప్ ఛార్జీలను ప్రజలు భరించలేరని గతంలోనే వామపక్షాలు స్పష్టం చేశాయన్న సంగతిని గుర్తు చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం వాస్తవాన్ని గుర్తించి ప్రజలపై భారాలు వేయలేము అని చెప్పడాన్ని తాము స్వాగతిస్తున్నామ న్నారు. ప్రభుత్వ ఆస్తులమ్మి ఖజానాను నింపుకుంటామంటే దాన్ని ఏమాత్రం సమ్మతించబోమని స్పష్టం చేశారు. రాష్ట్రానికి కేంద్రం నుండి రావల్సిన వనరులున్నాయని, రూ.20 వేల కోట్లు ఇప్పటికే కేంద్రం ఏపీ రాష్ట్రానికి బకాయి ఉందని తెలిపారు. పోలవరానికి కేంద్రం కేవలం డ్యాం కట్టడానికి నిధులిస్తుంది కానీ పునరావాసానికి ఇవ్వడం లేదని చెప్పారు. 2013 చట్టం ప్రకారం ? పునరావాసానికి ఇవ్వాల్సిన నిధులను ఇవ్వకుండా చేస్తున్నారని ఆరోపించారు. కాంట్రాక్టర్లకు నిధులను రెన్యువల్ చేస్తున్నారు కానీ పునరావాసానికి మాత్రం పదేళ్ళనాటి పద్ధతినే అనుసరించడం న్యాయం కాదన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరికీ పునరావాసాన్ని అప్‌డేట్ చేసి రూ.10 లక్షలకు తగ్గకుండా ఇవ్వాలని, వారికి ఇండ్లు, ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గిరిజనులకు, ఆదివాసీలకు ఇవ్వాల్సిన పూర్తిస్థాయి భద్రతను ఇస్తేనే పోలవరం


పూర్తవుతుందని, పునరావాసం పూర్తవుతుందని శ్రీనివాసరావు స్పష్టం చేశారు. కేంద్రం నుండి రావల్సిన రెవెన్యూ లోటు భర్తీ, కడప ఉక్కు ఫ్యాక్టరీకి నిధులు, చట్ట ప్రకారం రాష్ట్రానికి రావల్సిన ప్యాకేజీలను, ప్రత్యేక హోదాను సాధించాలని కోరారు. రాష్ట్రంలో కడప ఉక్కు ఫ్యాక్టరీని బలపరిస్తే ప్రజలకు ఉపాధి దొరుకుతుందని, కొనుగోలు శక్తి పెరుగుతుందని, అప్పుల నుండి కోలుకుంటారని అన్నారు. డీఎస్సీ సీట్లు భర్తీ చేయాలన్నారు. ప్రజలపై అదనపు భారాలను వేయబోమని చెప్పడమే కాదు కానీ ప్రజల ఆదాయ మార్గాలను పెంచే చర్యలను ప్రభుత్వం చేపట్టాలని శ్రీనివాసరావు కోరారు. కేంద్రంతో పోరాడి రాష్ట్రానికి రావల్సిన నిధులన్నిటినీ తీసుకురావాలని ఆశించారు.

## తప్పుల తడకగా బిసి కులగణన సర్వే

### సిఎం రేవంత్ తీరుపై మండిపడ్డ ఎంపి లక్ష్మణ్

హైదరాబాద్:ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కులగణనపై ప్రవేశపెట్టిన నివేదిక తప్పుల తడకగా ఉందని.. పూర్తిగా వాస్తవ విరుద్ధంగా ఉందంటూ బీజేపీ ఎంపీ లక్ష్మణ్ వ్యాఖ్యలు చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. సామాజిక న్యాయం పట్ల రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉండి ఉంటే బిల్లు తీసుకొని వచ్చేవారన్నారు. ఓబీసీలపై వలకబోస్తున్న ప్రేమ బయట పడిందని విమర్శించారు. బీసీల లెక్కలను తగ్గించి చూపించారని మండిపడ్డారు. బీసీలను రాజకీయంగా అణిచివేయాలని చూస్తోందని ఆరోపించారు. హిందూ బీసీలు, ముస్లిం బీసీలు అని పెట్టారని తెలిపారు. బీఆర్ఎస్ చేసిన సమగ్ర కుటుంబ సర్వేలో 52 శాతం బీసీలు అని అప్పుడు కేసీఆర్ చెప్పారని.. ఇప్పుడు బీసీలను 42 శాతానికి తగ్గించారన్నారు. లేస్తే రాహుల్ గాంధీ రాజ్యాంగం పుస్తకం పట్టుకుని తిరుగుతారని.. కనీసం అవగాహన ఉండాలన్నారు. 10 శాతం ముస్లిం బీసీలు, 36 శాతం హిందూ బీసీలు అని పెట్టారని.. ఇది ఒక భారీ కుట్ర అంటూ విరుచుకుపడ్డారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒకటే అని.. ముస్లిం మన్నన పొందడానికి ప్రయత్నం చేస్తున్నారన్నారు. ముస్లిం బీసీలు, హిందూ బీసీలు అంటూ రాజ్యాంగ విరుద్ధమైన అంశాన్ని చేర్చారన్నారు. బీఆర్ఎస్ అంబేద్కర్ మతపరమైన రిజర్వేషన్లకు వ్యతిరేకమన్నారు. రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని పట్టుకొని తిరగడం కాదని..చదివితే రాజ్యాంగంలో ఏం ఉందో తెలుస్తుందని వ్యాఖ్యలు చేశారు.

# హైబ్రీడ్ అన్యూటీ మోడ్ రోడ్ల నిర్మాణంలో వేగం పెంచాలి



**హైదరాబాద్:**రాష్ట్రంలో హైబ్రీడ్ అన్యూటీ మోడ్ రోడ్ల నిర్మాణంలో వేగం పెంచాలని రోడ్లు భవనాల శాఖమంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అధికారులను ఆదేశించారు. నియమ, నిబంధనలకు అనుగుణంగా హ్యామ్ రోడ్ల నిర్మాణం చేయాలని అధికారులకు సూచించారు. సచివాలయంలో హ్యామ్ రోడ్లపై ఆర్ అండ్ బీ అధికారులతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమీక్షించారు. మండలం నుంచి జిల్లా కేంద్రానికి మిస్సింగ్ లింక్ రోడ్లు, జిల్లా కేంద్రం నుంచి రాష్ట్ర రాజధానికి మిస్సింగ్ లింక్ రోడ్ల, అప్ గ్రేడేషన్ వంటి మూడు విభాగాలుగా నిర్మాణం చేపట్టాలన్నారు. హ్యామ్ రోడ్ల నిర్మాణంలో కన్సల్టెంట్లను గుర్తించి, డీపీఆర్ సిద్ధం చేయాలని ఆదేశించారు. మంచిగా ఉన్న రోడ్లను హ్యామ్ లోకి తీసుకువస్తే కన్సల్టెంట్లే బాగుపడుతరు కాబట్టి, అధికారులు హ్యామ్ రోడ్లను గుర్తించే క్రమంలో.. అత్యంత దారుణంగా ఉండి, ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న రోడ్లకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని దిశానిర్దేశం చేశారు.

రోడ్ల నిర్మాణంలో డివైడర్లు, లైంటింగ్, రోడ్డు విస్తరణ, పేవ్ డ్ షోల్డర్స్ ఏర్పాటులో ప్రభుత్వ గైడ్ లైన్స్ పాటించేలా పకడ్బందీగా వ్యవహరించాలని మంత్రి తేల్చిచెప్పారు. 15 ఏండ్ల పాటు హ్యామ్ రోడ్డు తీసుకున్న సంస్థే పూర్తిగా మొయింటినెన్స్ చేయాల్సి ఉన్నందున రోడ్డు నాణ్యతలో రాజీపడకుండా ఉండేలే ప్రతీ ఇంజనీర్ జాగ్రత్తగా పనులను తనిఖీ చేయాలని సూచించారు. ఇప్పటి వరకు మట్టి రోడ్డుగా ఉన్న రోడ్లను గుర్తిస్తే.. తన దృష్టికి తీసుకువస్తే వెంటనే మంజూరీ చేస్తానని అధికారులకు తెలిపారు. అటవీ అనుమతులతో మట్టిరోడ్లుగా ఉన్న రహదారులను భవిష్యత్తులో బీటీగా మార్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రజాధనంతో నిర్మిస్తున్న రహదారుల నిర్మాణంలో ఎక్కడా రాజీలేదని.. నాణ్యతలేని పనులు చేస్తే వెంటనే పనులను రద్దు చేస్తామని కోమటిరెడ్డి హెచ్చరించారు. హ్యామ్ రోడ్ల నిర్మాణాలకు సమయం కావాలని అడిగిన కన్సల్టెంట్ల అభిప్రాయాలను తోసిపుచ్చారు. ప్రజలు ఇబ్బందులు పడుతుంటే.. సంవత్సరం సమయం తీసుకుంటే ప్రమాదాల్లో చనిపోతే ఏవరు బాధ్యత వహిస్తారని మంత్రి నిలదీసారు. ఏ రోడ్డు నిర్మాణమైన రెండు, మూడు నెలల్లో ప్రారంభించేలా వేగంగా ముందుకు వెళ్లాలని ఆదేశించారు.

# ఎఫ్పిఓఎస్ పై రైతులకు అవగాహన: ఏఈవో సంతోష్

**కంగ్టి , ఫిబ్రవరి 05, మన సాక్షి :-**



సంగారెడ్డి జిల్లా నాగుర్ ( కే) గ్రామంలో వాటర్ సంస్థ నిర్వహించిన రైతుల సమావేశంలో భాగంగా ఏఈవో సంతోష్ మాట్లాడుతూ.. రైతులకి ఎఫ్పిఓ గూర్చి పూర్తిగా సవివరంగా సమాచారాన్ని తెలిపి రైతులు ఎఫ్పిఓనీ ఏర్పాటు చేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. వ్యవసాయంలో రైతు ఉత్పత్తిదారుల సంస్థల (ఎఫ్పిఓఎస్) ప్రాముఖ్యత చాలా కీలకం. ఈ సంస్థలు రైతులకు, ముఖ్యంగా చిన్న రైతులకు, వారి వనరులను సమీకరించడం, మార్కెట్ యాక్సెస్‌ను మెరుగుపరచడం మరియు వివిధ సహాయ సేవలను అందించడం ద్వారా వారికి సాధికారత కల్పించడంలో కీలకమైన సాధనాలుగా పనిచేస్తాయి. రైతుల సామాజిక–ఆర్థిక స్థితిని మెరుగుపరచడంలో గ్రామీణాభివృద్ధిని పెంపొందించడంలో మరియు స్థిరమైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడంలో ఎఫ్పిఓఎస్ కీలక పాత్ర పోషిస్తాయి. సమిష్టి చర్య మరియు సహకార సూత్రాల ద్వారా ఎఫ్పిఓఎస్ రైతులకు క్రెడిట్, ఇన్‌పుట్‌లు, సాంకేతికత మరియు మార్కెట్ సమాచారానికి పరిమిత ప్రాప్యత వంటి సవాళ్లను అధిగమించడానికి వీలు కల్పిస్తాయి. సారాంశంలో ఎఫ్పిఓఎస్ వ్యవసాయ రంగంలో సమ్మిళిత వృద్ధి, స్థితిస్థాపకత మరియు శ్రేయస్సు వైపు ఒక మార్గాన్ని సూచిస్తాయి. వ్యవసాయ ఉత్పత్తులను ఉత్పత్తి చేసే రైతులు సమూహాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా ఎఫ్పిఓఎస్ లు ఏర్పడతాయి. వ్యవసాయ ఉత్పత్తుల ఉత్పత్తి, మార్కెటింగ్‌లో సమిష్టిగా పనిచేయడానికి ఎఫ్పిఓలు ఏర్పాటు చేసుకుంటారు. ప్రయోజనాలువ్యవసాయ ఉత్పత్తుల ఉత్పత్తి, మార్కెటింగ్‌లో సమిష్టిగా పనిచేయడం పరపతి ప్రయోజనాలు పొందడం కొత్తగా వ్యాపారాలు ప్రారంభించడానికి కేంద్ర ప్రభుత్వం నుంచి సాయం పొందడం ఎఫ్పిఓఎస్ లను ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం కొన్ని పథకాలను అమలు చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు ఉన్నారు.

# ఎన్నికల విధుల పట్ల అప్రమతంగా ఉండాలి



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 5 మన సాక్షి:**

స్థానిక సంస్థల ఎన్నికల విధుల పట్ల అప్రమతంగా ఉండాలని నేలకొండపల్లి తహశీల్దార్ జె. మాణిక్యరావు సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులతో ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ఎన్నికల సమయంలో ఎలాంటి వివాదాలకు వెళ్లవద్దని సూచించారు. బాధితులు చేసుకున్న దరఖాస్తులను నిష్పక్షపాతంగా వెరిఫికేషన్ చేయాలని అన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూసే బాధ్యత ను తీసుకోవాలని అన్నారు. గ్రామాలలో శాంతి కమిటీలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. పల్లెలలో వివాదాలకు పాల్పడే వారిని గుర్తించి పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. రేషన్ కార్డుల దరఖాస్తుల వెరిఫికేషన్ లో క్షేత్ర స్థాయిలో ఉన్నది ఉన్నట్లు గా రిపోర్ట్ ఇవ్వాలని అన్నారు. చిన్న తప్పిదం చేసినా బాధ్యులు అవుతారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ యం.యర్రయ్య, ఈజీఎస్ ఏపీవో ఆర్.సునీత, ఈసీ శేషగిరిరావు, ఏఎస్సై సీతారాములు, ఆయా పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి వార్షిక పరీక్షలలో 100% ఉత్తీర్ణత సాధించాలి. ట్రైనీ కలెక్టర్ గరీమ నరుల.

**నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 05 మనసాక్షి**

పదవతరగతి వార్షిక పరీక్ష ఫలితాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి ట్రైనీ కలెక్టర్ గరిమా నరుల అన్నారు. ఎస్సి డెవలప్మెంట్ ఆద్వర్యంలో హాస్టల్ విద్యార్థులకు ప్రేరణ తరగతులనిర్వహణలో భాగంగా సింగారం కూడలి దగ్గర ఉన్న స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ నందు బుధవారం నిర్వహించిన శిక్షణా శిబిరానికి ముఖ్య అతిథిగా ట్రైనీ కలెక్టర్ పాల్గొన్నారు. అందులో భాగంగా ట్రైనీ కలెక్టర్ గరిమా నరుల మాట్లాడుతూ మార్చిలో జరగనున్న వార్షిక పరీక్షలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించి జిల్లాకు, ఎస్సి డెవలప్మెంట్ వసతి గృహాలకు మంచి పేరు తీసుకురావాలని ఆమె విద్యార్థులను కోరారు. ఇట్టికార్యక్రమానికి డి ఎస్సి డి. ఓ. ఉమాపతి జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్, బి సి సంక్షేమ అభివృద్ధి అధికారి అబ్దుల్ ఖలీల్, ఉపాద్యాయులు స్వామి, సంగీత, నారాయణరెడ్డి, మధు,మహేష్, వసంత్ రావ్, నరసప్ప వసతి గృహ సంక్షేమ అధికారులు, వెంకటేష్, అనిత, అఫ్జల్, నిర్మల, జగదీశ్వర్ రెడ్డి సిబ్బంది పూజారి నర్సింహులు, వసంత్, ఫీబమ్మ, చంద్రయ్య పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

**నల్లగొండ, ఫిబ్రవరి 05 ,మన సాక్షి:**



శాసనసభ, శాసనమండలిలో ఎస్సీ వర్గీకరణ ను ఆమోదిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేయడాని వ్యతిరేకిస్తూ మాల మహానాడు ఆధ్వర్యంలో బుధవారం స్థానిక గడియారం సెంటర్లో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాల మహానాడు నాయకులు మాట్లాడుతూ అట్టి తీర్మానాన్ని నల్లగొండ జిల్లా జాతీయ మాల మహానాడు సంఘం నుండి పూర్తిగా వ్యతిరేకించడం జరిగిందని ఎలాంటి ప్రామాణికం లేకుండా జనాభా లెక్కలు తీసుకొని వర్గీకరణ చేయడం అనేది చాలా విచారించవలసిన విషయంగా పరిగణిస్తున్నామని రాష్ట్రంలో ఎస్సీల మొత్తం జనాభా 62 లక్షలు చూపిస్తూ వర్గీకరణలో మాత్రం 51 లక్షలు జనాభాని మూడు భాగాలుగా విభజించడం జరిగిందని ఇందులో 10 లక్షలు మాలల జనాభా తక్కువగా చూపించడం జరిగిందని ఆరోపించారు. అలాగే బీసీల జనాభా ఇరవై ఒక్క లక్షలు తక్కువగా చూపించడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వే పూర్తిగా తప్పులతడకా అని తేలిపోయిందని కావున ఇట్టి వర్గీకరణను పూర్తిగా వ్యతిరేకిస్తూ రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను తగలబెట్టడం జరిగిందని తెలిపారు.ప్రభుత్వం వెంటనే వర్గీకరణ అంశాన్ని ఉపసంహరించుకోవాలి అని డిమాండ్ చేశారు.లేని పక్షంలో వచ్చే స్థానిక సంస్థల ఎలక్షన్లలో ప్రభుత్వాలకు వర్గీకరణకు మద్దతు తెలిపే పార్టీలకు మాలల సత్తా ఏందో చూపిస్తామని హెచ్చరిన్నారు. ఈ కార్యక్రమములో జాతీయ మాల మానాడు జాతీయ స్టీరింగ్ కమిటీ మెంబర్ గోలి సైదులు , జాతీయ మాలమానాడు జిల్లా అధ్యక్షులు బోగరి విజయకుమార్ , మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంద యాదగిరి ,మాలల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు అద్దంకి రవి గ చింతమల్ల విజయ్ ,బోగరి రామకోటి, వల్కి వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

# మద్యానికి బానిసై తోటలో పనిచేస్తున్న కూలి మృతి

**చింతపల్లి,ఫిబ్రవరి 05,మన సాక్షి:**



పామాయిల్ తోటలో కూలిగా పని చేస్తున్న వ్యక్తి మద్యానికి బానిసై మృతి చెందిన సంఘటన చింతపల్లి మండలంలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం ఒడిస్సా రాష్ట్రం మాల్కన్ గిరి జిల్లా, కింద గూడా గ్రామానికి చెందిన మహేష్ చౌడి 36 సంవత్సరాలు గల వ్యక్తి చింతపల్లి గ్రామ శివారులోని గోదాసు చక్రపాణి రైతు పామాయిల్ తోటలో కూలీగా పని చేస్తున్నాడు. మహేష్ చౌడి మద్యానికి అలవాటు పడి గత రెండు రోజుల నుండి అధికంగా మద్యం సేవించాడు. దీంతో ఆరోగ్య పరిస్థితి విషమించి వాంతులు చేసుకొని మృతి చెందాడు. అతని భార్య ఆయన ఐతు చౌడి ఇచ్చిన ఫిర్యాదు మేరకు చింతపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతుడు మహేష్ చౌడి, అతని భార్య ఐతు చౌడి, కూతురు బసంతిలు గత 45 రోజుల క్రితం కూలి కోసం వచ్చి ఫామ్ ఆయిల్ తోటలో పనిచేస్తున్నట్లు మృతుని భార్య పోలీసులకు వివరించారు.

# ఇండియన్ రెడ్ క్రాస్ భవన్ లో డ్రగ్స్ పై అవగాహన సదస్సు

**నల్లగొండ, ఫిబ్రవరి 05, మన సాక్షి:**



భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్రం నల్గొండ ఆధ్వర్యంలో స్థానిక ఇండియన్ రెడ్ క్రాస్ భవన్ నందు బుధవారం డ్రగ్ పై అవేర్నెస్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా షీ టీం సర్కిల్ ఇన్స్పెక్టర్ కోట కరుణాకర్ పాల్గొని యువతను ఉద్దేశించి గంజాయి వాడుతూ లేదా రవాణా చేసిన అట్టి వ్యక్తులకు ,1985 ప్రకారంగా 10 సం "రాలు జైలు శిక్ష, లక్ష రూపాయల జరిమానా చెల్లించాలి ఉంటుంది కావున యువత చెడు దారి పడకుండా ఉండాలంటే కుటుంబం తో ఎక్కువ సమయం గడపాలి అన్నారు. మీరు గంజాయి సేవించారా లేదా అని తెలుసుకునేందుకు ప్రభుత్వమే ప్రతి పోలీస్ స్టేషన్ కు డ్రగ్ కిట్టు ఏర్పాటు చేసిందని. ఆ కిట్టుతో పరీక్ష నిర్వహిస్తే 22 రకాలు డ్రగ్స్ బయటపడతాయని అన్నారు. ఎక్సైజ్ ఎస్సై విజయ్ కుమార్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యూత్ కోఆర్డినేటర్ మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి గారు, నాగిరెడ్డి గారు, నెహ్రూ యువ కేంద్ర అధికారి ప్రవీణ్ సింగ్, పెరిక సంపత్ కుమార్ ,కొండ నాయక్, ప్రసాద్, బాబురావు, ఎన్సిసి 31 బెటాలియన్ క్యాడెట్స్, సోషల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాల యువతి యువకులు పాల్గొన్నారు.

# జిల్లా జాతీయ మానవహక్కుల కార్యదర్శిగా ఎంప సల్మా

**రామసముద్రం,పిబ్రవరి 05,మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా ఉమ్మడి చిత్తూరుజిల్లా పుంగనూరు పట్టణం కెబిఎస్ వీధికి చెందిన ఏంఏ సల్మాకు జిల్లా జాతీయ మానవ హక్కుల విభాగం మరియు నేర నియంత్రణ కార్యదర్శిగా పదవి బాధ్యతలు వరించాయి. ఈ సందర్భంగా సల్మా మాట్లాడుతూ మానవ హక్కుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ, మానవ హక్కుల పరిరక్షణకు నిరంతరం పాటుపడతానని, ఎటువంటి లాభాపేక్ష లేకుండా స్వచ్ఛందంగా పనిచేస్తానని ఆమె అన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగలకు అండగా ఉంటుంది



**శాలిగౌరారం,ఫిబ్రవరి 05,మన సాక్షి:**

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగలకు అండగా ఉంటుందని ఎస్సి సెల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోడ అరుణ్ కుమార్ అన్నారు. బుధవారం శాలిగౌరారం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, సీతక్క,పొన్నం ప్రభాకర్, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు మందుల సామేలు, వేముల వీరేశం చిత్రపటాలకు కాంగ్రెస్ మండల ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మాదిగ మాదిగ ఉపకులాల చిరకాల ఆకాంక్ష ఎస్సి వర్గీకరణను సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా ఆగస్టులో తీర్పునిచ్చిన వెంటనే నిండు అసెంబ్లీలో వర్గీకరణను అమలు చేస్తామని చెప్పి,కమిటీ వేసి షమిమ్ అక్తర్ చేపట్టిన నివేదికను అసెంబ్లీలో ప్రవేశపెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగలకు అండగా నిలిచారన్నారు. మాదిగలంతా కూడా కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉండాలని కాంగ్రెస్ పార్టీతోనే ఎస్సీ వర్గీకరణ ఏ బి సి కి చట్టబద్ధత తీసుకువస్తుందన్నారు. అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ ఏబిసి నివేదికను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెడుతున్నప్పుడు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు పరారు అయ్యారని, బిఆర్ ఎస్ మాదిగలకు వ్యతిరేకంగా వ్యవహరించిందన్నారు. గతంలో బిఆర్ఎస్ దళిత ముఖ్యమంత్రిని చేస్తారని చేయలేదన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరసింహ ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కొమరయ్య , జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గూని వెంకటయ్య, చింత ధనుంజయ, ఐ ఎన్ టియుసి మండల అధ్యక్షులు బందెలా శ్రీను, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ కార్యదర్శి వేముల గోపీనాథ్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బొల్లికొండ గణేష్, మాదారం గురజాల గ్రామ శాఖ అధ్యక్షులు తోటకూరి పరుశురాం, కొక సాయి, మార్కెట్ డైరెక్టర్ పడాల రమేష్, గుండ్లపల్లి సైదులు, గుండ్లపల్లి శంకరయ్య, నవీన్ బోడ, దుపెల్లి శ్రీకాంత్, చింతల సతీష్, గుండ్లపల్లి నవీన్, మిరియాల భాస్కర్, ఇందనూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ



**రామసముద్రం,పిబ్రవరి 05,మన సాక్షి:**

అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం మినికి గ్రామ పంచాయతీ బూడిద పల్లె గ్రామం లో సమతా సైనిక్ ఆధ్వర్యంలో బుధవారం డాక్టర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ ఘనంగా నిర్వహించడం జరిగింది.అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి కొబ్బరి కాయలు కొట్టి పూజలు చేసి గొప్ప అన్న దానకార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ అధ్యక్షులు జయరాజ్, అరికల రామాంజులు, ఏపీ మోడల్ స్కూల్ చైర్మన్, సమతా సైనిక్ వైస్ ప్రెసిడెంట్ బాలాజీ, నాగరాజు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కంగ్టిలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన ర్యాలీ

**కంగ్టి, ఫిబ్రవరి 05, మన సాక్షి :**



సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల కేంద్రంలో యువ సైన్యం సభ్యుల ఆధ్వర్యంలో స్థానిక విద్యార్థులతో కలిసి పర్యావరణ పరిరక్షణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. బి. బస్వరాజ్, మెండే సంతోష్, లొండే నర్సింలు నేతృత్వంలో జరిగినది.ఈ కార్యక్రమంలో విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు యస్వంత్ మాట్లాడుతూ.. "ప్రస్తుత కాలంలో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడమే కాకుండా చెట్లను పెంచి పర్యావరణాన్ని సమతుల్యంగా కాపాడుకోవాలి. రానున్న వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ చెట్ల పెంపకానికి ప్రాధాన్యత ఇవ్వాలి అని అన్నారు. స్థానిక ప్రజలు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, యువత పర్యావరణ పరిరక్షణలో ముందుండడం సంతోషకరమని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు సుభాష్, లిటిల్ స్టార్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రకాంత్ గౌడ్, యువ సైన్యం సభ్యులు మెండే సంతోష్ రెడ్డి, అనిల్, రవి, జ్ఞాన వికాస్ స్కూల్ అధ్యాపకులు శివ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్ జెండర్ ఆన్ని చోట్ల ప్రాధాన్యత కల్పస్తాం: కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట,ఫిబ్రవరి 05,మన సాక్షి:**

ట్రాన్స్ జెండర్లుకు అన్ని చోట్ల ప్రాధాన్యత కల్పిస్తామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కోరారు.బుధవారం కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ జిల్లాలోని ట్రాన్స్ జెండర్ ల సమస్యల గురించి అధికారులతో, ట్రాన్స్ జెండర్ లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ట్రాన్స్ జెండర్ ల సమస్యల పరిష్కారానికి జిల్లా సంక్షేమ అధికారిని నోడల్ ఆఫీసర్ గా నియమించటం జరిగిందని ట్రాన్స్ జెండర్ లు ఎదుర్కొంటున్న సమస్యలను జిల్లా సంక్షేమ అధికారికి తెలియజేయాలని సూచించారు. ట్రాన్స్ జెండర్ లు ఆధార్ కార్డులో మార్పులు చేయుటకు ప్రత్యేక క్యాంప్ లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఈ డి యం ని ఆదేశించారు.ట్రాన్స్ జెండర్లు తమ గుర్తింపు కార్డుల కోసం నేషనల్ పోర్టల్ ఫర్ ట్రాన్స్ జెండర్ పర్సన్స్ అనే పోర్టల్ ద్వారా ఆన్ లైన్ లో ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి పరిశీలన తదుపరి జిల్లా కలెక్టర్ గుర్తింపు కార్డులు జారీ చేయటం జరుగుతుందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి కే.నరసింహ రావు ,లీడ్ బ్యాంకు మేనేజర్ బాపూజీ , సి డి పి ఓ రూప, మిషన్ శక్తి కో ఆర్డినేటర్ చైతన్య,మున్సిపల్ సిబ్బంది , మెప్మా అధికారులు, ట్రాన్స్ జెండర్ లీడర్ బానోతు శ్రీ లేఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ఆన్లైన్ లో పంట వివరాలు నమోదు: ఏఈవో గీత

**కంగ్టి, ఫిబ్రవరి 05, మన సాక్షి :**



సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని దామరగిద్ద (పీఎం) గ్రామంలో బుధవారం రైతులు సాగు చేస్తున్న పంట వివరాలను ఆన్లైన్ నమోదు చేసేందుకు గ్రామాల్లో డిజిటల్ క్రాప్ సర్వే ( డిసిఎస్ ) నిర్వహిస్తున్నట్లు ఏఈవో గీత ఒక ప్రకటనలో తెలిపారు.క్షేత్రస్థాయిలో పంట చూసి నమోదు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి రైతు తమ వేసిన పంటలను నమోదు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రైతులు మారుతి,అంజమ్మ,లక్ష్మణ్,శ్రీను,రాందాస్, జ్ఞానేశ్వర్ ఉన్నారు.

# లేబర్ కోడ్‌లను రద్దు చెయ్యాలి




**మదనపల్లి, ఫిబ్రవరి 05, మన సాక్షి :**

కేంద్ర ప్రభుత్వ రైతు, కార్మిక పేదలను దగా చేసే బడ్జెట్ ను వ్యతిరికించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పి.శ్రీనివాసులు పిలుపునిచ్చారు. బుధవారం కురబలకోట మండల కేంద్రంలో మదనపల్లి కడప రోడ్డు పై ఆంధ్రప్రదేశ్ రైతు, వ్యవసాయ, కౌలు రైతు సంఘాల ఆధ్వర్యంలో నిరసన రాస్తారోకో చేపట్టారు.

ప్రజా వ్యతిరేక బడ్జెట్ రద్దు చెయ్యాలని, లేబర్ కోడ్ లను రద్దు చెయ్యాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ముందుగా తహసీల్దార్ కార్యాలయం నుండి కడప రోడ్డు వరకు ప్రదర్శన నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు మాట్లాడుతూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజలను దగా చేసేదిగా ఉందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో వ్యవసాయ రంగానికి, గ్రామీణ ఉపాధి హామీ పథకానికి భారీగా కోతలు విధించారని, దీని వలన వ్యవసాయ రంగం పూర్తిగా దెబ్బతినే పరిస్థితి ఉందని అన్నారు.

ప్రజా పంపిణీ వ్యవస్థకు భారీగా నిధులు తగ్గించడం అన్యాయమన్నారు.

రైతులకు మద్దతు ధర కల్పించడంలోనూ, సబ్సిడీ ఇవ్వడంలోనూ కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని మండిపడ్డారు. పేదలకు ఇస్తున్నటువంటి సంక్షేమ పథకాలకు భారీగా కోతలు విధించడం అన్యాయమని అన్నారు. కార్పొరేట్లకు ఊడిగం చేసే విధంగా బడ్జెట్ ప్రవేశపెట్టారే తప్ప, ఏ రంగానికి, అభివృద్ధికి నిధులు బడ్జెట్లో కేటాయించలేదని విమర్శించారు. విభజన హామీలు అమలు చేయడంలోనూ, ప్రత్యేక హోదా, వెనకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమకు, పోలవరం నిర్వాసితులకు మొండి చేయి చూపించారని అన్నారు. రాష్ట్ర రాజధానికి నిధులు కేటాయించకుండా మరో మారు రాష్ట్రాన్ని మోసం చేశారని అన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 42 రకాల కార్మిక చట్టాలను రద్దు చేసి పెట్టుబడిదారులకు ఊడిగం చేసే నాలుగు కోడ్ లు తెచ్చిందని అన్నారు.

దేశవ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు, ప్రజా సంఘాలు నిరసన వ్యక్తం చేస్తున్నా కార్పొరేట్ లకు ఊడిగం చేస్తున్న కేంద్ర ప్రభుత్వానికి చెవికెక్కక పోవడం దుర్మార్గం అన్నారు. ప్రజలందరూ కేంద్ర దగాకోరు బడ్జెట్ ను వ్యతికేకించాలని, కార్మికులను బానిసలుగా మార్చే లేబర్ కోడ్ లను వ్యతికించాలని పిలుపునిచ్చారు. లేబర్ కోడ్ లు రద్దు చేసి కార్మిక చట్టాలు పటిష్టంగా అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఎ.సుశీల, యం.గౌరీ, వి.సుభద్ర, కె.ప్రమీల, జి.ప్రమీల, శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కృష్ణా అవతారంలో భక్తులకు దర్శనం




**రామసముద్రం,ఫిబ్రవరి 05,మన సాక్షి:**

అన్నమయ్య జిల్లా రామసముద్రం మండల కేంద్రంలో వెలసి ఉన్న శ్రీ లక్ష్మీ జనార్ధన స్వామి ఆలయంలో రథసప్తమి వేడుకలలో భాగంగా 2వ రోజు ఆలయ ప్రధాన అర్చకులు పార్ధసారధి బటర్,కులశేఖర్ బటర్,ఉదయం శ్రీ వారిని సుప్రభాత సేవతో మేలుకొలుపు అంగరంగ వైభవంగా స్వామివారికి అభిషేకాలు, అర్చనలు,ఉంజల సేవ నిర్వహించి భక్తులకు దర్శనభాగం కల్పించారు.అనంతరం స్వామి వారు శ్రీ రామ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారిని చూసేందుకు భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు, ఆలయఅర్చకులు స్వామిదర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ బ్రహ్మోత్సవాలు సందర్బంగా రాత్రి సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా భజన కార్యక్రమాలు నిర్వహించారు.

# సాయి సన్నిధిలో శ్రీ లలితా సహస్రనామ శతకోటి మహా యజ్ఞం

**చింతపల్లి,ఫిబ్రవరి 05,మన సాక్షి:**



చింతపల్లి మండల కేంద్రంలోని స్థానిక సాయి మందిరంలో గురువారం మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు శ్రీ లలితా సహస్రనామ శతకోటి మహా యజ్ఞం గిన్నిస్ బుక్ రికార్డు కార్యక్రమం నిర్వహించబడుతుందని ఆలయ కమిటీ చైర్మన్ మంచి కంటి ధనంజయ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూశ్రీ శ్రీ శ్రీ కృపా నిధి గురు మహారాజ్ ( పీఠాధిపతులు) శ్రీ సామ్రాజ్య లక్ష్మి మహా సంస్థాన్, బెంగళూరు స్వామీజీ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించనున్నారని వారు పేర్కొన్నారు.ప్రతినిత్యం లక్షలాది భక్తులు లలితా సహస్ర నామ పారాయణ చేసి గిన్నిస్ బుక్ రికార్డు స్థాపించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే ప్రస్తుత పరిస్థితుల్లో హిందువులలో సమైక్య భావన, భారతదేశ విశ్వ గురువు కావాలనే సంకల్పంతో సనాతన ధర్మాన్ని ప్రచారం చేస్తూ అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకి శ్రీ సామ్రాజ్యలక్ష్మి దేవాలయం నిర్మాణం చేస్తున్న పూజ్య గురువర్యులు సిద్ధయోగి శ్రీ కృపా నిధి మహారాజ్ ఈ మహా యజ్ఞం విశ్వ కళ్యాణం కోసం ఈ కార్యక్రమాన్ని సంకల్పించారన్నారు. ఈ అద్భుత కార్యక్రమాన్ని మీ యొక్క మొబైల్ ద్వారా, లాప్ టాప్, కంప్యూటర్ ద్వారా మీ వాయిస్ ని రికార్డు చేసుకోవచ్చని పేర్కొన్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తుల అందరి వాయిస్ రికార్డు చేసి శతకోటి పారాయణ అనంతరం 20 26 సంవత్సరం మాఘ మాసంలో లోక కళ్యాణం కోసం 1008 హోమ గుండాలతో శ్రీ సామ్రాజ్యలక్ష్మి మహాయాగం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇక్కడ సాయి సన్నిధిలో పారాయణం చేసిన అందరి వాయిస్ లు నాసా వారి సహకారంతో విషయంలోవిడుదల చేయబడతాయన్నారు. ఎక్కడి వారైనా ఏ భాష వారైనా స్త్రీ పురుష భేదం లేకుండా అన్ని వయసుల వారు పాల్గొనవచ్చునని ఆసక్తి గల భక్తులు వివరాల కోసం 8179260444,9642089900,833392394, ఈ ఫోన్ నెంబర్ల ద్వారా సమాచారాన్ని పొందగలరని వారు కోరారు. ఈ సమావేశ కార్యక్రమాల్లో ఆలయ కమిటీ నిర్వాహకులు ప్రధాన కార్యదర్శి కొమ్మెరి శెట్టి వెంకటయ్య, కోశాధికారి ఊరే కృష్ణయ్య, తడకమళ్ళ శ్రీనివాస్, కుంభం పుల్లారెడ్డి, వేద పండితులు తదితరులు ఈ సమావేశ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల తనిఖీ చేసిన ఎంఈఓ

**కంగ్టి, ఫిబ్రవరి 05, మన సాక్షి :**



సంగారెడ్డి జిల్లా కంగ్టి మండలం వాచు తాండ లోని ప్రభుత్వ పాఠశాలను ఎంఈఓ ఎంఈవో రహీమొద్దీన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజనాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం పాఠశాల పరిసరాలను పరిశీలించి శుభ్రతను పాటించాలని సూచించారు. పాఠశాల అడ్మిషన్ రిజిస్టర్లను, హాజరు రిజిస్టర్ లను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం సరఫరా చేయాలని, డ్రాప్ అవుట్ లేకుండా విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఆర్పి తులసిరాం, ప్రధానోపాధ్యాయురాలు రూత, విద్యార్థులు ఉన్నారు.

# విప్లవ సంస్కృతికోద్యమం నిర్మాణానికి పూనుకుందాం




**సూర్యాపేట,ఫిబ్రవరి 05,మన సాక్షి:**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పాత వ్యవసాయ మార్కెట్ నుండి శంకర్ విలాస్ మీదగా కొత్త బస్ స్టాప్ నుండి భారీ ర్యాలీ గా తిరుమల గ్రాండ్ వరకు చేరుకొని అరుణోదయ జండా ఆవిష్కరణ ను అరుణోదయ రాష్ట్ర అధ్యక్షులు పి నాగన్న ఆవిష్కరణ చేశారు. అనంతరం విలీన సభ రాష్ట్ర అధ్యక్షులు వేణు అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ఏ ఐ కే ఎం ఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వి కోటేశ్వరరావు మాట్లాడుతూ విప్లవ సంస్కృతికి ఉద్యమాన్ని మరింతగా తీవ్రతరం చేయాల్సిన అవసరం నేడు ఎంతైనా ఉందని సూర్యాపేటలో జరిగిన రెండు అరుణోదయ సంస్థలు రానున్న కాలంలో ఈ కర్తవ్యాన్ని తమ భుజాల మీద ఎత్తుకోవాలని అన్నారు. కళ కళ కోసం కాదని అది ప్రజల కోసమని ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని అట్ల కృషి చేస్తూ తమ ప్రాణాలను అరుణోదయ కోసం అర్పించిన కానూరి వెంకటేశ్వరరావు, అరుణోదయ రామారావు, వై వెంకన్నలు చూపిన బాటలో ముందుకు కొనసాగాలని కోరారు. దేశంలో పెను ప్రమాదంగా ముందుకొస్తున్న కషాయికరణకు, కార్పొరేట్ కారణకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విలీన సభలో ముఖ్యవక్త యోచన మాట్లాడుతూ తుపాకి తూట ఎంత బలమైనదో . కళాకారుడు చేతిలోని డప్పు,కకాళీ గజ్జలు అంత బలమైనవి గుర్తించాలన్నారు. ప్రజా సమస్యలను ప్రజలకు అర్థం చేయించడంలోనే గాకుండా కళల కోసం తమ ప్రాణాలను అర్పించిన వారందరి వారసత్వంలో కొనసాగుతున్న అరుణోదయ నిజమైన విప్లవ సంస్కృతిక సంస్థ అని అన్నారు.ఈ విలీన సభలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే గోవర్ధన్, ఆవునూరి మధు సూర్యాపేట జిల్లా కార్యదర్శి మందారి డేవిడ్ కుమార్, రాయి కృష్ణ,డాక్టర్ రంగారెడ్డి, ధర్మాజున్ చిన్ని, భద్రయ్యలు రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీశైలం, ఉదయగిరి, చిరంజీవి, కిషన్, కంచన పల్లి సైదులు, సంజీవ, బొంగరపు వెంకన్న, లక్ష్మి, జ్యోతి, రాజమల్లయ్య, ఉమేష్, నాగేష్, వెంకన్న, పవన్, ఐ ఎఫ్ టి యి జిల్లా కార్యదర్శి గంట నాగయ్య, ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా అధ్యక్షకార్యదర్శిలు పోటు లక్ష్మియ్య,బొడ్డు శంకర్, ఐ ఎఫ్ టి యి జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు, వి నర్సింహా రావు, పి ది ఎస్ యి రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్ కంచనపల్లి సైదులు, జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి, డివిజన్ కార్యదర్శి పిడమర్తి భరత్, పి వై ఎల్ రాష్ట్ర నాయకులు బండి రవి, ప్రవీణ్, సామా నర్సి రెడ్డి, రమేష్, ప్రవీణ్, సంజీవ్ రెడ్డి మెబెల్లి తదితరులు పాల్గొన్నారు.

# విశ్వం డిగ్రీ కళాశాలలో క్యాంపస్ సెలక్షన్లు



**మదనపల్లి, ఫిబ్రవరి 05, మన సాక్షి:**

కురబలకోట మండలం అంగళ్ళు గ్రామంలోని విశ్వం డిగ్రీ కళాశాలలో ముత్తూట్ ఫినిక్రాప్ ఆధ్వర్యంలో క్యాంపస్ సెలక్షన్లు నిర్వహించినట్టు కళాశాల ప్రిన్సిపాల్ సి. రఘునాథరెడ్డి తెలిపారు. తీవ్ర పోటీలోనూ 36 మంది విద్యార్థులు ఎంపిక అయ్యారు. కంపెనీ హెచ్ఆర్ లు నాగరాజు,దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు.ఎంపికైన విద్యార్థులను చైర్మన్ మలిపెద్ది ప్రభాకర్ రెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సి. రఘునాథరెడ్డి,అకడమిక్ ఇంఛార్జి డి.సుధాకర్, ప్లేస్మెంట్ ఆఫీసర్ అర్షద్, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# సిఎం రేవంత్ చిత్రపటానికి పాలాభిషేకం



**సూర్యాపేట,ఫిబ్రవరి 05,మన సాక్షి:**

దేశ చరిత్రలో కనీవిని ఎరగని రీతిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ ఉప కులాలపై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రవేశ పెట్టిడం హర్షణీయమని కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాదిగలు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర పర్యటక శాఖ అభివృద్ధి చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి నివాసం వద్ద సీఎం రేవంత్ రెడ్డి,పటేల్ రమేష్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సంధర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌరవిస్తూ ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేసి మాదిగ ఉప కులలపై తీర్మానించడం చారిత్రాత్మక నిర్ణయం అన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చి ఏళ్లు గడిచినప్పటికి మాదిగలను గత ప్రభుత్వాలు మాదిగలను విశ్వరించాయని ఆరోపించారు. సుమారు గత 35 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ కోసం అనేక పోరాటాలు చేసిన మాదిగల ఉద్యమాన్ని గౌరవిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవడంపై మాదిగలంతా సంతోషాలతో మునిగి పోయారని చెప్పారు.అందుకు రాష్ట్ర మాదిగలంతా కాంగ్రెస్ పార్టీ అధి నాయకత్వానికి,సిఎం రేవంత్ రెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటారని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు కొండగడుపు సూరయ్య,జ్యోతి కరుణాకర్, వల్దాస్ దేవేందర్, తెలంగాణ మాదిగ ఫెడరేషన్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పాలడుగు పరుశురా%శీ%,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దైద సాగర్, బాలెంల మాజీ సర్పంచ్ మారేపల్లి ప్రభాకర్,మామిడి వెంకటేశ్వర్లు, వల్దాస్ కొండల్, మామిడి మల్లేష్,మామిడి సైదులు,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# జనాభా ప్రతిపాదికన స్థానిక సంస్థలలో రిజర్వేషన్ కల్పించాలి



**సూర్యాపేట,ఫిబ్రవరి 05,మన సాక్షి:**

తెలంగాణ రాష్ట్రంలో బీసీ జనాభా ప్రాతిపదికన స్థానిక సంస్థల రిజర్వేషన్ కల్పించిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షులు దంతాల రాంబాబు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో బీసీలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారానికై వివిధ డిమాండ్స్ తో కూడిన వినతిపత్రం ఏవో శ్రీకాంత్ కి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జనగణాలలో కులగణాల చేపట్టాలని ఆ వచ్చే రిపోర్టును బట్టి ఆయా కులాలు జనాభా నిష్పత్తి ప్రకారమే చట్టసభల్లో రిజర్వేషన్తో పాటు విద్య, వైద్యం, ఉపాధి రంగంలోనూ ఉద్యోగాలలోనూ, ఉద్యోగాల ప్రమోషన్లలోను రిజర్వేషన్ అమలు చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో రెండు ఎకరాల విస్తీర్ణంలో బీసీ భవనాలు నిర్మించాలని అన్నారు. పార్లమెంటు సమావేశాల్లోనే బీసీలకు 50 శాతం చట్టసభలో రిజర్వేషన్ బిల్లు పెట్టి అమలుపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా నాయకులు బూర వెంకటేశ్వర్లు, దంతాల పద్మ రేఖ, దేశ గాని హేమలత, రెడ్డి మల్ల శ్రీనివాస్, మల్సూరు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం ప్రాణదానమే


**మదనపల్లె, ఫిబ్రవరి 05, మన సాక్షి:**



అంగళ్లులోని మిట్స్ ఇంజినీరింగ్ కళాశాల నందు మదనపల్లె %శ్రీ% లైన్స్ క్లబ్ ఆద్వర్యంలో రక్త దాన శిభిరము కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కల్పన మాట్లాడుతూ రక్త దానము చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత ,అవసరం అన్నారు. రక్తదానం ఒకరి ప్రాణాలను రక్షించడంలో సహాయపడే గొప్పదానం. ఇదొక నిస్వార్థమైన చర్య, సమాజంలోని ప్రతి పౌరుడి బాధ్యత కూడా. రక్తదానం చేయడంలోనూ దాతలు సురక్షితమైన రక్తాన్నే దానం చేయాలి. అందువల్ల రక్తదానం చేసేందుకు అర్హులైన వారి సంఖ్య చాలా తక్కువ ఉంటుంది. గణాంకాల ప్రకారం మన దేశంలో ఆసుపత్రిలో చేరే ప్రతి ఏడుగురిలో ఒకరికి రక్తం అవసరం అవుతుంది. కానీ అర్హులైన వారిలో కేవలం 10 శాతం కంటే తక్కువ మంది మాత్రమే ఏటా రక్తదానం చేస్తున్నారు. ఇందుకు కారణాలు చాలా ఉండొచ్చు, అయితే కొందరు తాము రక్తదానం చేస్తే తమ ఆరోగ్యానికి ఏదైనా హాని ఉండొచ్చు అనే భయంతో వెనకడుగు వేస్తున్నారు. వాస్తవానికి రక్తదానం చేయడం వలన వారు వేరొకరికి ప్రాణం పోయడంలో సహాపడటమే కాకుండా రక్తదాతకు కూడా పలు రకాల ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని ఆయన అన్నారు. విద్యార్థులు ఎంతో ఆసక్తి తో ఈ కార్యక్రమం లో సుమారు 108 మంది రక్త దానం చేశారు. ఈ కార్యక్రమము లో గౌతమ్ రెడ్డి, ఏ.డి,సి.ఎస్, లైన్స్ క్లబ్, భాస్కరాచారి, జోన్ చైర్ పర్సన్ , మహేష్ లైన్స్ జి.ఈ.టి మెంబెర్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కమల్ బాషా, డాక్టర్ చెన్నయ్య , యెన్.ఎస్.ఎస్ కో ఆర్డినేటర్ రాజేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల జాతర పోస్టర్ ఆవిష్కరణ

**పెన్ పహాడ్,ఫిబ్రవరి 05,మన సాక్షి:**



మండల పరిధిలోని చిదేళ్ల గ్రామములో ఈ నెల 12వ తారీకు నుండి 17వ తారీకు వరకు జరుగు శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల జాతర పోస్టర్ ఆవిష్కరణను దేవాలయ కమిటీ చైర్మన్ మోదుగు నర్సిరెడ్డి, వైస్ చైర్మన్ దేశ గాని రాజీవ్ గాంధీ అధ్యక్షతన జాతర పోస్టర్ ఆవిష్కరణ జరిగినది ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడుతూ ఈనెల 12వ తారీఖున మధ్యాహ్నం ఒంటిగంటకు లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల ఊరేగింపుతో 17వ తారీఖున శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల కళ్యాణ మహోత్సవం చంద్రపట్నం నిర్వహించబడుతుందని వారు తెలిపినారు. తెలంగాణ ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మహిళ ఇన్విటేషన్ కబడ్డీ మ్యాట్ పై నిర్వహించబడుతున్నాయని వారు తెలిపినారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జూలకంటి వెంకటరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ వెన్న సీతారాం రెడ్డి, మాజీ సర్పంచ్ పరెడ్డి సీతారాం రెడ్డి, తంగెళ్ళగూడెం మాజీ సర్పంచ్ బాదే ఈశ్వరమ్మ ధర్మయ్య, దేశ గాని శ్రీనివాస్, వెన్న గోపిరెడ్డి, కీర్తి వెంకట్రావు, కీర్తి ఎలమంచయ్య, బిజీగా గోపి, జాల సైదులు, గొట్టిపర్తి గోవింద్, బొమ్మిరెడ్డి రవీందర్ రెడ్డి, అనంతుల ఆంజనేయులు, షేక్ షాంద్, మునగవేటి వెంకటేష్ ,చేరాల బ్రహ్మచారి, కొండమీది గోపి, పందుల నాగరాజు ,దేవరం ప్రభాకర్ రెడ్డి, కొండమీది ఎర్ర గోపయ్య, దేవాలయ పూజారి గోపయ్య మరియు దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు..

# పెద్దగట్టు జాతరకు అన్ని ఏర్పాట్లు చేయాలి





## భక్తులకు ఇబ్బంది కలుగకుండా చూసుకోవాలి
## పటిష్ట పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేయాలి
## కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్

**సూర్యాపేట,ఫిబ్రవరి 05,మన సాక్షి:**

శ్రీ లింగమంతుల స్వామి (పెద్దగట్టు ) జాతరకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్ తెలిపారు. బుధవారం సూర్యాపేటలోని దురాజ్ పల్లి పెద్దగట్టు వద్ద సంబంధిత శాఖల అధికారులతో జాతర ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

పోలీస్ సిబ్బంది పెద్దగట్టు వద్ద బందోబస్తు ఏర్పాటు పకడ్బందీగా ఉండాలని, అన్నిచోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, అలాగే పార్కింగ్ ప్రదేశాలు వద్ద, ట్రాఫిక్ నియంత్రణ, చేయుటకు ప్రత్యేక సిబ్బందిని కేటాయించాలని అలాగే భక్తుల కొరకు ప్రవేశ ద్వారాలు నిష్క్రమణ ద్వారా వద్ద ప్రత్యేక నిగా ఏర్పాటు చేయాలని, విఐపి ల కోసం ప్రోటోకాల్ అధికారిని నియమించాలని, సూపర్ డెంటల్ ఆఫ్ పోలీస్ రవికుమార్ కు కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ అధికారులు అన్ని శాఖల అధికారులతో సమన్వయంతో పని చేయాలని దేవస్థానం చుట్టూ ఉన్న వ్యవసాయ భూములను స్వీకరించి పార్కింగ్ , తాత్కాలిక బస్టాండ్లు ఏర్పాటు కొరకు భూమి చదును చేయడం, యాదవ పెద్దలకు సాంప్రదాయ వస్తువులు మరియు బట్టలు ఏర్పాటు చేయవలసిందిగా ఆర్డీవో వేణుమాధవ్ కు కలెక్టర్ తెలిపారు. మున్సిపల్ కమిషనర్ శానిటేషన్, రోడ్లకు ఇరువైపున ఉన్న బుషెస్ తొలగింపు అలాగే తాత్కాలిక మరుగుదొడ్ల నిర్మాణం, గుట్టపైన మహిళల కొరకు డ్రెస్సింగ్ రూమ్ లో ఏర్పాటు, అలాగే మూడు షిఫ్టులలో 24 గంటలు పారిశుద్ధ్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చేయడం అన్ని పార్కింగ్ ప్లేస్ ల వద్ద టవర్ లైట్లు, గుడి చుట్టూ ఉన్న రోడ్లకు లైట్లు ఏర్పాటు, చేయాలని అలాగే స్టాల్స్ కొరకు ఆయా శాఖల వారికి టెంట్లు, బల్లలు, కుర్చీలు ఏర్పాటు 5 జనరేటర్లు సిద్ధంగా ఉంచాలని, అవసరమగు ప్రాంతాలలో టాయిలెట్స్ నిర్మాణం చేయాలని, గట్టుకు చుట్టుపక్కల ఏర్పాటును కమిషనర్ పరిశీలించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

అలాగే ఆర్డబ్ల్యూఎస్ అధికారులు మంచినీటి సౌకర్యాన్ని ఏర్పరచాలని, పార్కింగ్ ప్లేస్ ల వద్ద భక్తులు ఎక్కువగా ఉండే ప్రాంతాల వద్ద త్రాగునీటి కొరకు పంపులు ఏర్పాటు చేయాలన్నారు. పంచాయతీ సిబ్బంది పారిశుధ్యం మరియు ఇతర పనులు పరిరక్షించడానికి పంచాయతీ కార్యదర్శులు మరియు సిబ్బందిని నియమించాలని కలెక్టర్ తెలిపారు. విద్యుత్ అధికారులు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా కోసం అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నిచోట్ల లైట్ల ఏర్పాట్లు ఉండాలని అలాగే జాతరకోవచ్చు భక్తుల అహల్లాదం కోరకు ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేసిన పిదప అన్ని వినోద వస్తువులతో ట్రైలర్ రన్ నిర్వహించాలని, అనుమతులు నిబంధనలకు కచ్చితంగా పాటించాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ప్రధమ చికిత్స కేంద్రాలు ఏర్పాటు, అలాగే వైద్య సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండేలా విధులు ఏర్పాటు చేయాలని దగ్గరలో ఉన్న పీహెచ్సీ లలో సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని డిఎం అండ్ హెచ్ ఓ కోటాచలం కు ఆదేశించారు. ఎండోమెంట్ డిపార్ట్మెంట్ వారు ఆలయం చుట్టూ కలర్ లైటింగ్ ఏర్పాట్లు, అవసరమైన చోట ప్రసాద్ కౌంటర్లు అమర్చటం అలాగే ఆలయం పైన ఎప్పటికప్పుడు పరిశుభ్రత పాటించాలని జాతర జరుగుటైంలో కామన్ కంట్రోల్ నెంబర్ ఏర్పాటు చేయాలని, దీనికి ఒక ప్రత్యేక అధికారిని నియమించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

ఈసారి జాతరకు 16వ తేదీన సాయంత్రం నుండి 18వ తేదీ వరకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొంటారని ఈవో కుశలయ్య తెలిపారు. గుట్ట పైన స్నానాలు చేసిన పిమట దుస్తులు మార్చుకొనుటకు ప్రత్యేక గదులను ఏర్పాటు చేయాలని ,కళ్యాణ కట్ట వద్ద తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. దేవాలయంలోకి దర్శనానికి వచ్చే వీఐపీలకు రెవెన్యూ మరియు ఎండోమెంట్ సిబ్బంది సమన్వయంతో దర్శనాలు కల్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. మిషన్ భగీరథ అధికారులు భక్తులకు తాగునీరు అందించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. తాత్కాలిక మరుగుదొడ్లు బాత్ షవర్లు తగినంత నీటి సరఫరా జరిగె విధంగా ఏర్పాటు చేయాలన్నారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు లింగమంతుల స్వామి జాతరకు వచ్చే అన్ని రోడ్లను పరిశీలించి, బషెస్ ను తొలగించి రోడ్లను భక్తులకు సౌకర్యవంతంగా తీర్చిదిద్దాలన్నారు. ఆర్ అండ్ బి అధికారులు దేవస్థానం వద్ద క్యూలైన్, మెట్లు ,చెరువు చుట్టూ బార్కెట్లు, చెరువుచుట్టూత బార్కెట్స్ తో పాటు ఫెన్సింగ్ కూడా ఏర్పాటు చేయాలన్నారు. అగ్నిమాపక సిబ్బంది కంట్రోల్ రూమ్ వద్ద ఒక పెద్ద అగ్నిమాపాక యంత్రం, పార్కింగ్ ప్లేస్ వద్ద అగ్ని మాపక యంత్రం ,రెండు మొబైల్ వెహికల్స్ కూడా సిద్ధంగా ఉంచాలని కలెక్టర్ జిల్లా అభిమాపక అధికారికి ఆదేశించారు.

ఆర్టీసీ సిబ్బంది తాత్కాలిక బస్టాండ్ ల ఏర్పాటు, అలాగే బస్సులు సులువుగా వెళ్లడానికి రావడానికి రోడ్డు మార్గాలు, రాష్ట్రంలోని అన్ని ప్రముఖ ప్రదేశాల నుండి వచ్చే బస్సులకు ఏర్పాట్లు చేయాలని, అలాగే బస్సుల ద్వారా ప్రముఖ ప్రదేశాలకు జాతర గురించి తెలిసే విధంగా గోడ పత్రికలు అందించాలని కలెక్టర్ తెలిపారు. ఎక్సైజ్ శాఖ వారు ముఖ్యమైన కూడళ్ల వద్ద చెక్పోస్టులు ఏర్పాటు చేసి పరిశీలించాలన్నారు. జాతర జరిగే సమయంలో ఆహార కమిటీలు ఆహార పదార్థాలు విక్రయించే వద్ద పరిశీలించాలని భక్తులకు పరిశు భ్రమైన ఆహారం అందేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. జాతర జరుగు సమయంలో మీడియా మిత్రులకు అన్ని ఏర్పాట్లు చూడాలని అలాగే సంస్కృతిక కార్యక్రమాలు ,అన్ని కార్యక్రమాలను విడియో కవరేజీ, పోస్టర్ల ముద్రణ, అన్ని ప్రాంతాలకు గోడపత్రికలు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జాతర జరుగు సమయంలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, భక్తులకు తమ సేవలు అందించాలని ,జాతర విజయవంతానికి అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు, లింగమంతుల స్వామి ట్రస్ట్ బోర్డు చైర్మన్ పోలబోయిన నరసయ్య యాదవ్, ఆర్డిఓ వేణుమాధవ రావు, సిపిఓ ఎల్ కిషన్, డి.ఎస్.పి రవికుమార్, జిల్లా వైద్య అధికారి కోటాచలం, డిపిఓ నారాయణరెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఎండోమెంట్ ఈవో కుశలయ్య, కలెక్టరేటే ఎవో సుదర్శన్ రెడ్డి , సూపర్నెంట్ పద్మారావు, తాసిల్దారులు శ్యాంసుందర్ రెడ్డి, కృష్ణయ్య, పంచాయతీరాజ్ ఈఈ మాధవి,%ఖువ% రాహూల్,ఈఈ ఆర్డబ్ల్యూఎస్ వైస్ శ్రీనివాసరావు ,గ్రిడ్ అరుణాకర్ రెడ్డి, డి టి ఓ సురేష్ రెడ్డి ,ఫైర్ ఆఫీసర్ నారాయణ, డి ఎం ఆర్ టీసీ డి సుందర్. ప్రజా ప్రతినిధులు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణ కొరకు అవగాహన సదస్సు



**పెన్ పహాడ్,ఫిబ్రవరి 05,మన సాక్షి:**

నులిపురుగుల నివారణ కొరకు మండలంలోని వివిధ గ్రామాల అంగన్వాడి టీచర్లకు అవగాహన సదస్సు బుధవారం పెన్ పహాడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రము లో సమావేశ మందిరము నందు జరిగినది. ఈ సమావేశంలో మండల వైద్యాధికారి కె స్రవంతి మాట్లాడుతూ జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఫిబ్రవరి 10వ తారీఖు నాడు నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా 1 సంవత్సరము నుండి 19 సంవత్సరముల పిల్లలకు పాఠశాలల్లో అంగన్వాడి కేంద్రాలలో వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ జరుగుతుందని అన్నారు. గ్రామాలలో తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. ప్రజలు అప్రమత్తతతో వ్యాధులు దూరం నేటి అధునాతన విజ్ఞానంతో ఎంతటి వ్యాధులకైన పరిష్కారం మార్గం ఉందన్నారు. ప్రజలు వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పి హెచ్ ఎన్ శశిరేఖ, హెచ్ ఇ ఓ చంద్రశేఖర్ రాజు, హెచ్ ఈ ఓ శ్రీనివాసులు, సూపర్వైజర్ సైదయ్య, ఐసిడిసి సూపర్వైజర్ స్వప్న, వివిధ గ్రామాల అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## సూర్యాపేట జిల్లా పోలీసులకు ఫైరింగ్ శిక్షణ

**సూర్యాపేట,ఫిబ్రవరి 05,మన సాక్షి:**



ప్రతి సంవత్సరం నిర్వహించే పోలీసు వార్షిక మోబిలైజేశన్ లో భాగంగా జిల్లా పోలీసు సిబ్బందికి ఆయుధ పరిజ్ఞానం, ఫైరింగ్ నిర్వహణపై శిక్షణ నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు అర్మ్డ్ రిజర్వు అదికారుల పర్యవేక్షణలో నల్గొండ జిల్లా అన్నేపర్తి బెటాలియన్ ఫైరింగ్ రేంజ్ నందు సూర్యాపేట జిల్లా పోలీసులకు ఫైరింగ్ నిర్వహించారు. బుధవారం జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్, అధనపు ఎస్పి లు నాగేశ్వరరావు, జనార్ధన్ రెడ్డి, డి.ఎస్.పిలు హాజరై ఫైరింగ్ ప్రాక్టీస్ చేయడం జరిగినదన్నారు. జిల్లాలో ఉన్న 500 మంది పోలీసు సిబ్బంది ఈ ఫైరింగ్ శిక్షణను సద్వినియోగం చేసుకున్నారు. ఎస్పి మాట్లాడుతూ పోలీసు విధుల నిర్వహణలో, శాంతి భద్రతల రక్షణలో సాంకేతికత తోపాటు ఆయుధ పరిజ్ఞానం అవసరం ఉంటుంది అని తెలిపినారు. పోలీసు సిబ్బంది అందరూ ఫైరింగ్ చేయాలని తెలిపినారు. దీనిలో భాగంగానే సిబ్బందికి వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్ నిర్వహిస్తున్నాం అని తెలిపినారు. ఏ ఆర్ అధనపు ఎస్పి జనార్ధన్ రెడ్డి, డి.ఎస్.పినరసింహ చారి, ఏ ఆర్ అడ్మిన్ ఇన్స్పెక్టర్ నారాయణ రాజు ఫైరింగ్ ప్రాక్టీస్ ను పర్యవేక్షణ చేశారు. ఆర్ఎస్ఐ లు సురేష్, రాజశేఖర్, సాయిరాం లు ఫైరింగ్ రేంజ్ నందు విధులు నిర్వర్తించారు.

## మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభం



**మందమర్రి రూరల్ 5ఫిబ్రవరి మనసాక్షి.**

మందమర్రి పట్టణ హొటల్లో కంటే తక్కువ రేట్లకే భోజనం టిఫిన్ చాయిలు దొరుకుతాయని మందమర్రి మండల ప్రజా పరిషత్ ఆవరణలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా మంచిర్యాల్ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ బుధవారం రోజు ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా శక్తి క్యాంటీన్ జిల్లాలో ఐదు మండలాలకు మంజూరు కావడం జరిగిందని మండల మహిళా సమాఖ్య పరిధిలో ఈ క్యాంటీన్ నిర్వహణ జరుగుతుందని తెలిపారు బయటి హొటల్ లో కంటే క్వాలిటీ భోజనం టిఫిన్ దొరుకుతుందని క్వాలిటీగా మెయింటైన్ చేసేలా చూస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్డి.ఓ.పిడి కిషన్ మండల ప్రజాపరిషత్ అధికారి రాజేశ్వర్ తహసిల్దార్ సతీష్ రెవెన్యూ అధికారి గణపతి ఏ.పి.వో.రజియా ఏపిఎం .సి.సీలు తదితరులు పాల్గొన్నారు

## బి ఆర్ఎస్ కార్యకర్తలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు



జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండల కేంద్రంలోని బిఆర్ఎస్ కార్యకర్తలు ముద్దం శరత్ గౌడ్ బండి లింగస్వామి గౌడ్ మేకల సతీష్ బైరీ రవి కుమార్ యాదవ్ బైరి రాకేష్ యాదవ్ లా పై కాంగ్రెస్ నాయకులు అక్రమ ఎస్సీ ఎస్టీ కేసులు బనయించి నందున వారిని వారి నివాసాల్లో పరమర్శించిన వారికి మనో ధైర్యాన్ని ఇచ్చిన మాజీ బిఆర్ఎస్ ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పదవ తరగతి విద్యార్థులకు దాతల చేయూత అభినందనీయం



**పెన్ పహాడ్,ఫిబ్రవరి 05,మన సాక్షి:**

పదవ తరగతి విద్యార్థులకు దాతల సహకారం అభినందనీయం మండల పరిధిలోని అనాజిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు గత సంవత్సరం 10వ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు దాతలు నగదు బహుమతి, మెరిట్ సర్టిఫికెట్లు మరియు బంగారు పతకాలు అందించారు. 10వ తరగతిలో మొదటి స్థానం సాధించిన సలువోజు భార్గవి కి మరియు ద్వితీయ స్థానం సాధించిన తండు అజయ్ కుమార్ కు దాతలు బహుమతులు అందించారు. 2014 లో అనాజిపురం గ్రామస్తులు డాక్టర్ మల్ రెడ్డి అర్జున్ రెడ్డి పాఠశాల నూతన భవన నిర్మాణమునకు సుమారు రెండు ఎకరాల స్థలాన్ని విరాళంగా ఇచ్చారు. అప్పటినుండి ప్రతి సంవత్సరం గ్రామంలోని అనేకమంది దాతలు విద్యార్థులకు విద్యా విషయంలో, క్రీడల విషయంలో ప్రతిభ కనబరిచిన వారికి ప్రోత్సాహంగా నగదు బహుమతులు అందజేస్తున్నారు. బహుమతులు అందజే స్తున్న దాతలు శ్రీ కందుకూరి పుల్లారెడ్డి లక్ష్మమ్మల జ్ఞాపకార్థం డాక్టర్ మల్ రెడ్డి అర్జున్ రెడ్డి పదివేల రూపాయలు నగదు, మెరిట్ సర్టిఫికెట్ మరియు బంగారు పతకం,బైరెడ్డి మట్టా రెడ్డి జ్ఞాపకార్థం బైరెడ్డి ప్రతాపరెడ్డి తెలుగు సబ్జెక్టులో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థికి పదివేల రూపాయల నగదు బహుమతి మరియు మెరిట్ సర్టిఫికెట్,రిటైర్డ్ రిజిస్ట్రార్ చిన్నయ్య వారి కూతురు మరియా రాణి జ్ఞాపకార్థం ప్రథమ స్థానంలో వచ్చిన విద్యార్థికి ఐదువేల నూట పదహార్లు, నగదు బహుమతి మరియు ద్వితీయ స్థానంలో వచ్చిన విద్యార్థికి మూడువేల నూట పదహార్లు అందజేసి విద్యార్థులను ఎంతో ప్రోత్సహిస్తున్నారు. ఈ సంవత్సరం లయన్స్ క్లబ్ సూర్యాపేట వారు పాఠశాల విద్యార్థులకు షూ, బెల్ట్, టై లను బహుకరించి పాఠశాల అభివృద్ధిలో తోడ్పడుతున్నారు. ఇంకా అనేకమంది దాతలు పాఠశాలకు కావలసిన మౌలిక వసతుల కోసం ముందుకు రావడానికి సిద్ధంగా ఉన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు డి వస్రాం నాయక్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి గ్రామస్తులు చేస్తున్న సహకారం మరువలేనిదని,ఈ సహకారం ఇలాగే కొనసాగితే పాఠశాల ను ఇంకా అభివృద్ధి చేస్తానని చెబుతూ దాతలకు మరియు గ్రామస్తులకు ధన్యవాదాలు, శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ డి ఈ సైదిరెడ్డి , ఉపాధ్యాయులు నాగమణి, సురేష్ కుమార్, భాస్కరరావు, ప్రభాకర్, ధర్మేష్, ఖాజా మొయినుద్దీన్, రామ మోహనా చారి, సాదియా మొదలగువారు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడపరాదు: ఏఎస్ఐ. ఆంజనేయులు



**నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 05 మనసాక్షి :-**

జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలో ఏఎస్ఐ. ఆంజనేయులు ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని సత్యనారాయణ కూడలి దగ్గర పట్టణ పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీ లు నిర్వహించారు. పలు వాహనదారులకు బ్రీత్ అనలైజర్ తో డ్రంకన్ కండిషన్ తనిఖీ చేసి 11 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం జరిగింది అని ఏఎస్ఐ. ఆంజనేయులు తెలిపారు.

## మరణానంతర నేత్రదానానికి విశేష స్పందన

**నల్లగొండ,ఫిబ్రవరి 05,మన సాక్షి:**



నల్గొండ పట్టణం ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా నివాసితులైన కర్నే శంకరయ్య బుధవారం తెల్లవారు జామున మరణించడంతో రామగిరి హాస్పిటల్ డాక్టర్ హరికృష్ణ, సాయి రక్ష హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రభాకర్ గౌడ్ అందించిన సమాచారంతో, మృతుని కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు భార్య అరుణ కుమారుడు నాగరాజు కుమార్తె అల్లుడు లిఖిత చంద్రకాంత్ ఉప్పు రామమూర్తి అన్న కర్నే నాగయ్య శ్రీకాంత్, కిట్టు, శ్రీనివాస్, రాము, సోమ నేతాజీ లను సంప్రదించగా, ఇద్దరు కార్నియల్ అంధులకు కంటిచూపును ప్రసాదించటానికి ఉపయోగపడే నేత్రదానానికి అంగీకరించడంతో బుధవారం నేత్రధా నాన్ని డాక్టర్ పుల్లారావు తోపాటు ఐ డొనేషన్ సెంటర్ కు చెందిన టెక్నీషియన్ జానీ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ చిరునోముల, వీరి ఇంటికి వెళ్లి, కార్నియా అనే కంటిపురను సేకరించారు. ఈ సందర్భంగా మేనేజర్, డాక్టర్ పుల్లారావు మాట్లాడుతూ సేకరించిన నేత్రాలను (కార్నియా అను కంటిపొర లను) హైదరాబాదులోని ఐ బ్యాంక్ లకు పంపించి, 72 గంటలలోగా కెరిటోప్లాస్టి ఆపరేషన్ చేయించి కార్నియల్ అంధులకు కంటిచూపు తెప్పించడం జరుగుతుందని తెలిపారు. లయన్స్ క్లబ్ కార్యదర్శి నిమ్మల పిచ్చయ్య, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ దామొర యాదయ్య, డాక్టర్ హరికృష్ణ అనిత రాణి, ప్రవీణ్ , రమేష్, ఇతర సభ్యులు, లయన్స్ క్లబ్ ఆఫ్ లెజెండ్స్ చార్టెడ్ ప్రెసిడెంట్ వనం శ్రీకిషన్, నేత్రదాతల కుటుంబ సభ్యులను అభినందించారు.

## ఎస్సి వర్గీకరణను వ్యతిరేకిస్తూ నిరసన తెలిపిన మాల విద్యార్థి సమాఖ్య తెలంగాణ
### వెంటనే రిజర్వేషన్ బిల్లును రద్దు చేయాలి

**ఖమ్మం బ్యూరో, ఫిబ్రవరి 5మన సాక్షి:**



ఖమ్మం నగరంలో బుధవారం అంబేద్కర్ సెంటర్ లో రిజర్వేషన్ వర్గీకరణ బిల్లు ను తెలంగాణ రాష్ట్రం ఆమోదించి మాలలకు తీరని అన్యాయం చేయడం ద్వారా జరిగిన అన్యాయాన్ని తీవ్రంగా ఖండిస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి తీవ్ర హెచ్చరిక ను జారీ చేసిన ప్రగతి శీల మాల విద్యార్థి సమాఖ్య కమిటీ తెలంగాణ నిరసన తెలిపింది . తెలంగాణా రాష్ట్రంలో ఉన్నటువంటి ఎంపీలు , ఎమ్మెల్యేలు , ఎమ్మెల్సీలు ఇప్పటికైనా మీ యొక్క వాయిస్ ని వినిపించుకుంటే రాబోయే ఎలక్షన్లలో భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని ప్రగతిశీల మాల విద్యార్థి సమైక్య తెలంగాణ కమిటీ సభ్యులు మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రగతి శీల మాల విద్యార్థి సమాఖ్య కమిటీ సభ్యులు పాలకుర్తి భాస్కర్ బుర్రి నరసింహారావు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42% కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉంది

## కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్

**శేరిలింగంపల్లి (ఫిబ్రవరి 05)మన సాక్షి**



దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న వర్గీకరణ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించినందుకు డప్పులు కొట్టి కృతజ్ఞతలు తెలిపారు శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్. సామాజిక,ఆర్థిక,విద్యా,ఉపాధి,రాజకీయ,కుల గణన (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే 2024) సర్వేకు జస్టిస్ షమీమ్ అక్తర్ నేతృత్వంలోని ఏకసభ్య కమిషన్ నివేదికలోని కీలకమైన మూడు అంశాలకు మంత్రిమండలిలో ఆమోదించి,శాసనసభలో ప్రకటన చేసిన నేపథ్యంలో ఈరోజు శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం నాయకులతో కలిసి డాక్టర్.బాబా సాహెబ్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా బీసీ,ఎస్సీ,ఓసి,ఎస్టీ,మైనారిటీ సామాజిక వర్గానికి చెందిన నాయకులు పెద్దఎత్తున పాల్గొన్ని సీఎం ఏ.రేవంత్ రెడ్డి మంత్రివర్గానికి శుభాకాంక్షలు, అభినందనలు, ధన్యవాదాలు తెలియజేశారు. రాహుల్ గాంధీ ,సోనియా గాంధీ ,మల్లికార్జున్ ఖర్గే ,కేసి వేణుగోపాల్ ,దిపాదాస్ మున్షీ ఎమ్మెల్యేలకు ధన్యవాదాలు తెలిపారు,కాంగ్రెస్ పార్టీ ఎవరికి వ్యతిరేకం కాదని పార్టీల అభిప్రాయాలు తీసుకున్నాకే ,బడుగు బలహీన వర్గాలు సామాజిక,రాజకీయ,ఉద్యోగాల్లో ఎదగాలని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ ఆకాంక్ష అని అన్నారు.ప్రజాపాలనకు నిదర్శనం కాంగ్రెస్ ప్రభుత్వం అని,కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేస్తుందని,మాట ఇచ్చి చేసి చూపే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అని,అభివృదే ప్రధాన లక్ష్యంగా,ప్రజలకు,మైనార్టీలకు,బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటాం అని తెలిపారు.ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో పెట్టిన విధంగా కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కుల గణన సర్వే ద్వారా బడుగు బలహీన వర్గాలకు మెమెంతో మాకంతా అన్న విధంగా తెలంగాణ శాసనసభ కులగణన ఆమోదించించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం నాయకులు రాములు గౌడ్,బలింగ్ యాదగిరి గౌడ్,వీరేందర్ గౌడ్,కనకమామిడి నరందేర్ గౌడ్,శేఖర్ ముదిరాజ్,మన్నెపల్లి సాంబశివరావు,ఉరిటీ వెంకట్ రావు,ప్రభాకర్ రెడ్డి,కట్ల శేఖర్ రెడ్డి,వల్లపు సురేందర్,రాజేందర్ గౌడ్,పట్వారీ శశిధర్,గఫర్, విజయభాస్కర్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు బాష్పక యాదగిరి,శ్యామ్,కృష్ణ,శ్రీనివాస్ గౌడ్, జహంగీర్, యాదయ్య,రవి కుమార్,రామచందర్,యాలమంచి ఉదయ్ కిరణ్,సత్తి రెడ్డి,పద్మ రావు,నాయీమ్, రాజేష్, యాదగిరి,వెంకటేష్,హనుమంతు,జవీద్,శ్రీనివాస్ రెడ్డి,లక్ష్మణ్,భరత్,బాలరాజు ముదిరాజ్,సత్యనారాయణ యాదవ్,కృష్ణ యాదవ్,అస్లాం,శివ గౌడ్,జగదీష్, నర్సింహ రాజు,జంగిర్,సురేష్ గౌడ్,కార్తిక్ గౌడ్,ఖాజా,గోపాల్ నాయక్,చంద్రమౌళి,శేరిలింగంపల్లి యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నితిన్ గౌడ్,ఆదిత్య ముదిరాజ్,మధు,వెంకటేష్ ముదిరాజ్,మహిళలు సునీత రెడ్డి,కల్పన ఏకాంత్ గౌడ్,లక్ష్మి,శిరీష సతుర్,జయ,శివాని,శాంత,సావిత్రి,జ్యోతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ. ఆంజనేయులు మాట్లాడుతూ వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదని మద్యం సేవించి వాహనాలు నడిపితే రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోయే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. కావున వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదు అని వాహనదారులకు సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారికి జరిమానా తో పాటు జైల్ శిక్ష విధించడం జరుగుతుందని, మద్యం సేవించిన కేసులు పునరావృత్తం అయితే వాహనాన్ని సీజ్ చేయడం జరుగుతుందని దాంతోపాటు డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు,కార్మిక ప్రజావ్యతిరేక బడ్జెట్ ను వ్యతిరేకించండి




**దేవరకొండ ఫిబ్రవరి 05 మనసాక్షి :**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు కార్మిక ప్రజా వ్యతిరేక బడ్జెట్ ను వ్యతిరేకించాలని సంయుక్త కిసాన్ మోర్చా,జాతీయ కార్మిక సంఘాల పిలుపుమేరకు బుధవారం దేవరకొండ పట్టణ కేంద్రంలో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పార్లమెంట్లో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఉందని,ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా కేంద్ర ప్రభుత్వం విస్మరించిందని వారు అన్నారు. ఈ బడ్జెట్ ఆదానీ,అంబానీలకు మేలు చేసే విధంగా ఉందని,బీజేపీ కార్పొరేట్ శక్తులు దేశ ప్రయోజనాలను,బడ్జెట్ ను తమకు అనుకూలంగా నిర్ణయించే స్థాయికి మోడీ ప్రభుత్వం దిగజారిందని అన్నారు. ఈ బడ్జెట్లోవిద్య, వైద్యంపై బడ్జెట్లో కేటాయింపులు జరగలేదని, అత్యధికంగాపేదలకు ఉపయోగపడే ఉపాధి హామీలో నిధులను పూర్తిగా తగ్గించి పేదల నోట్లో మట్టి కొట్టిందని వారు ఆరోపించారు. బిజెపి పాలిత రాష్ట్రాలకు, కూటమి భాగస్వామ్య పక్షాల రాష్ట్రాలకు బడ్జెట్లో కేటాయింపులు తప్ప మిగతా రాష్ట్రాలకుకేటాయించలేదని, బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం మొండి చేయి చూపించిందని ఆయన అన్నారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి గత సంవత్సరం కేటాయించిన 63 వేల కోట్లు మాత్రమే ఉన్నదని, ఇంకా అదనంగా పెంచలేదని సంవత్సరానికి 200 పనిదినాలు పెంచుతూ రోజుకు కూలి 600 రూపాయలు ఇవ్వాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలపైన కనీస మద్దతు ధర పైన రైతులు ఢిల్లీ సరిహద్దుల్లో రైతుల పోరాటం చేస్తున్న రైతులకు కనీసం మద్దతు ధర కల్పించడంలో కేంద్ర ప్రభుత్వంవిఫలమైందన్నారు. ఒక దేశ ప్రధానిఇది పేదల బడ్జెట్ అని చెప్పటం ఎంత మోసపూరితమైన కుట్ర అని అర్థమైతుందన్నారు. హైదరాబాదు నుండి విజయవాడ వెళ్లే రైలు సింగిల్ లైన్ కారణంగా నాలుగు ఐదు గంటల సమయం పడుతుందని అందుకని అనేక సంవత్సరాలుగా డబల్ ట్రాక్ ఏర్పాటు చేయాలి తెలుగు ప్రజలు కొట్లాడుతున్న ఆ ఉసే బడ్జెట్లో ఎత్తలేదని,మరి బిజెపి ఎంపీలు ఏం చేస్తున్నారో ఆత్మ విమర్శ చేసుకోవాలనిఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కార్మికులు పొట్ట తారమ్మ బాష్పాక ఏసు పి రాజేష్ ఏసోబు సక్రు నాయక్ విజయలక్ష్మి వెంకటయ్య సతీషు శ్రీను ధనమ్మ శ్రీకాంత్ శ్రవం రుద్రమ్మ అనిత సంధ్యా ముత్యాలమ్మ సాలమ్మ జయమ్మ యాదయ్య నరేష్ ఏసు వెంకటయ్య సైదులు సుజనా కరుణాకర్ బిక్షపతి మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శృంగేరి పీఠాధిపతి దర్శనం చేసుకున్న చైర్మన్ సీతారాములు

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 5 మన సాక్షి:**



కాశీ లో శ్రీ శృంగేరి పీఠాధిపతి ఉత్తరాధికారి 37 వ పీఠాధిపతి శ్రీశ్రీ విధుశేఖర భారతీ తీర్థ మహాస్వామి ని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు దర్శించుకున్నారు. కాశీలో బుధవారం తన కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు....పీఠాధిపతి ని దర్శించుకోవటం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. పాడి పంటలతో కళకళలాడాలని.... ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తకొత్తూరు మాజీ సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నేతన్న పొదుపు పథకమునకు దరఖాస్తులు ఆహ్వానం

**నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 05 మనసాక్షి :-**

నేతన్న పొదుపు పథకము (త్రిఫ్ట్ ఫండ్) కొరకు చేనేత కార్మికులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా చేనేత జౌలిశాఖ సహాయ సంచాలకులు డి బాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వము చేనేత కార్మికులకు నేతన్న పొదుపు పథకము (త్రిఫ్ట్ ఫండ్) పునః ప్రారంభము చేసి నూతన మార్గదర్శకములు విడుదల చేసిందన్నారు. పథకము యొక్క గడువు (24) నెలలుగా నిర్ణయించారన్నారు. చేనేత కార్మికులు మరియు అనుబంధ చేనేత కార్మికుల నుండి దరఖాస్తులు కోరడమైనదనీ తెలిపారు. దరఖాస్తు దారుడు తమ దరఖాస్తుతో ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ బుక్ కాపీ, ఆర్ డి-%×%, ఆర్ డి-%××% దరఖాస్తు ఫారములు మరియు (6) పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు జతచేసి దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకొనుటకు ఈ క్రింద అర్హతలు కలిగి ఉండవలెను: నేసే కార్మికులు మరియు చేనేతకు అనుబందమైన పనులు చేయువారు అర్హు లన్నారు.(డైయింగ్/డిజైనింగ్/ వార్పింగ్/ వైండింగ్ మొదలగు వాటిలో అనుభవజ్ఞు లై ఉండాలి.) చేనేత కార్మికులు మగ్గము యొక్క జియో టాగ్ నెంబర్ను కలిగి ఉండాలని, ఇట్టి దరఖాస్తులను ఈనెల 15వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాల కొరకు జిల్లా చేనేత జోలి శాఖ కార్యాలయంలో సంప్రదిం చాలని ఆయన తెలిపారు.

# జిల్లాలో ముగిసిన ఆపరేషన్ స్మైల్

## 197 మంది బాలల గుర్తింపు: ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

**సూర్యాపేట,ఫిబ్రవరి 05,మన సాక్షి:**



జిల్లాలో జనవరి నెలలో నెలరోజుల పాటు జిల్లా పోలీసు, జిల్లా యంత్రాంగం, బాలల రక్షణ, లేబర్, రెవెన్యూ, హెల్త్ మొదలగు డిపార్ట్మెంట్ ల అధికారుల సమన్వయంతో నిర్వహించిన ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంను పగడ్బందిగా నిర్వహించామని జిల్లా జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ తెలిపారు . ఈ కార్యక్రమం ద్వారా జిల్లా వ్యాప్తంగా నిరాదరణకు, వెట్టిచాకిరీ గురవుతున్న 197 మంది బాలలను గుర్తించి వారి తల్లిదండ్రులకు, సమరక్షులకు క్షేమంగా అప్పగించడం జరిగినదని అన్నారు. వీరిలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన వారు బాలురులు 82 మంది, బాలికలు 15 మంది ఉన్నారు, అలాగే ఇతర రాష్ట్రాలకు చెందిన వారు బాలురు 75 మంది బాలికలు 22 మంది ఉన్నారు అని చెప్పారు.అధికారుల పర్యవేక్షణలో జిల్లా వ్యాప్తంగా రెస్క్యూ టీమ్స్ వివిధ ప్రదేశాల్లో వీరందరినీ గుర్తించి వీరికి రక్షణ కల్పించడం జరిగినదని అన్నారు. ఆపరేషన్ స్మైల్ ఉద్దేశ్యాన్ని, లక్ష్యాన్ని చేరేలా సిబ్బంది అందరూ బాగా పని చేశారు, భాలల రక్షణలో తనిఖీలు నిరంతరంగా నిర్వహిస్తామని అన్నారు. బాలల వికాసానికి, బంగారు భవిష్యత్తుకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి అని కోరారు . వెట్టిచాకిరి గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు. చదువుతో మంచి భవిష్యత్తు ఉన్నది అనే విషయాన్ని తల్లిదండ్రులు గుర్తించాలని ప్రభుత్వాలు ఉచిత వసతి తో కూడిన విద్యను అందిస్తున్నాయి, పిల్లలను ఉన్నత చదువులు చదివించి వారికి బంగారు భవిష్యత్తును అందించాలి అని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.

# ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల క్యాలెండర్ ఆవిష్కరణ



**మల్లాపూర్ ఫిబ్రవరి 5 మన సాక్షి**

మల్లాపూర్ మండలంలోని ముత్యంపేట మండల ప్రాథమిక పాఠశాలలో బుధవారం మండల విద్యాధికారి దామోదర్ రెడ్డి చేతుల మీదుగా ముత్యంపేట మండల ప్రాథమిక పాఠశాల క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ ముత్యంపేట పాఠశాల తరఫున క్యాలెండర్ చేయించడం అభినందనీయమని ప్రధానోపాధ్యాయుడు గంగాధరను అభినందించారు. ఈక్యాలెండర్ ఆవిష్కరణలో పాఠశాల విద్యార్థులతో పాటు సి ఆర్ పి తెడ్డు దేవరెడ్డి, ఉపాధ్యాయుడు జగన్మోహన్ పాల్గొన్నారు.

# తక్షణమే కంకర మిల్లు తొలగించాలి

**కొండమల్లేపల్లి,ఫిబ్రవరి 05,మన సాక్షి:**



కొండమల్లేపల్లి మండలం గాంధీనగర్ గ్రామం శివారులోని ఉన్నటువంటి 342 సర్వేనెంబలో ఎ 104-00 ఎకరములు ( గానుగుట్ట) రామావత్ శ్యామల భర్త రమావత్ రవీంద్ర కుమార్ కు చెందిన. ఈ కంకర మిల్లు ఆదిత్యనగర్ సమీపంలో ఉన్నందునను వారు వేసే పెద్ద పెద్ద బ్లాస్టింగ్ల వలన మూడు నుంచి నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్నటువంటి మా ఇల్లు శబ్దాలకు అదిరి ఇంట్లో ఉన్న సామాగ్రి కదులుతున్నాయి సన్న దుమ్ము వచ్చి గడ్డి పై చెట్లపై పడడం వల్ల పశువులు మేకలు గొర్లకు ఇబ్బందులు జరుగుతున్నాయి ఈ కంకర మిల్లు రాళ్లు పేలడం వల్ల ఎప్పుడు ఏమవుతుందని పక్కనున్న ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు ప్రాణాలు అరచేతులు పెట్టుకొని అలాగే కంకర మిల్లులకు వచ్చే టిప్పర్లు 24 గంటలు నడవడం వలన దుమ్ము కాలు రోడ్డుపై పడటం వలన రోడ్డు పూర్తిగా పాడైపోయింది వాహనదారులు పాదాచార్యులు రైతులు వారి కులాలకు వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నారు.

# అర్హులైన పత్రిక విలేకరులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలి



**కొండమల్లేపల్లి,ఫిబ్రవరి 05,మన సాక్షి:**

కొండమల్లేపల్లి మండల పరిధిలో పనిచేసే అర్హులైన పత్రిక విలేకరులకు ఇళ్ల స్థలాలు, ఇండ్లు మంజూరు చేయాలని దేవరకొండ ఆర్డిఓ రమణా రెడ్డి కి కొండమల్లేపల్లి ప్రెస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కొండమల్లేపల్లి ప్రెస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఏరుకొండ రాము మాట్లాడుతూ మండల పరిధిలో గత కొన్ని సంవత్సరాలుగా వివిధ పత్రికలలో పనిచేస్తున్న అర్హులైన విలేకరులకు ఇళ్ల స్థలాలు, ఇండ్లు మంజూరు చేయాలన్నారు. ఎలాంటి లాభాపేక్ష లేకుండా వ్యయ ప్రయాసలకు ఓర్చి ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారదులుగా పనిచేస్తున్న విలేకరులను గుర్తించి సహకరించాల్సిందిగా కోరారు. మండలంలో పనిచేసే పత్రిక విలేకరులందరికీ ఒకేసారి ఇవ్వాలన్నారు. పరిశీలించి అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు సహకరిస్తామని ఆర్డిఓ సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి ప్రెస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏరుకొండ రాము, బూతరాజు ఆంజనేయులు, కుంభం గిరి ,తోటపల్లి శ్రీనివాస్, దండు రవికుమార్, ఎండి ఖదీర్, దోటి గణేష్, ఐతపాక సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐఎస్ఎఫ్ జాతీయ కౌన్సిల్ సమావేశాలను విజయవంతం చేయాలి


**నాచారం,05ఫిబ్రవరి,మన సాక్షి**



ఈ నెల 9, 10 తేదీల్లో నగరంలో నిర్వహించనున్న ఏఐఎస్ఎఫ్ జాతీయ కౌన్సిల్ సమావేశాలను విజయవంతం చేయాలని విద్యార్థి నాయకులు పిలుపునిచ్చారు. సమావేశాలకు సంబంధించిన కరపత్రాలను ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్రమోడీ ప్రభుత్వం నూతన జాతీయ విద్యావిధానం 2020 పేరుతో విద్యను పూర్తిగా తమ ఆధిపత్యంలోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. ప్రభుత్వ విద్యను కేంద్రీకరణ, కార్పొరేటీకరణ, వ్యాపారీకరణ, కాషాయీకరణను ప్రోత్సహించే నిర్ణయాలు తీసుకుంటోందని ధ్వజమెత్తారు. దేశంలో యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. ఈ విధానాలు ప్రభుత్వ విద్యా వ్యవస్థను ధ్వంసం చేసేందుకు తీసుకుంటున్న చర్యలుగా అభివర్ణించారు. కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి కనీసం పది శాతం నిధులు కేటాయించకుండా, జీడీపీలో ఆరు శాతం నిధులు కేటాయించకుండా ఎలా ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షిస్తారని ప్రశ్నించారు. నూతన విద్యావిధానం, విశ్వవిద్యాలయాల నిధుల కోత, ఫెలోషిప్ల నిలిపివేత, వర్సిటీలలో ఖాళీ పోస్టులను భర్తీ చేయకపోవడం, వర్సిటీలలో ప్రజాస్వామ్య వాతావరణం లేకుండా చేయడంపై ఉద్యమించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. తక్షణమే జాతీయ నూతన విద్యావిధానాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. జాతీయ నూతన విద్యావిధానం రద్దుకై విద్యార్థులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. వీటన్నింటిపై లోతుగా చర్చించేందుకు 9, 10 తేదీల్లో హిమాయత్ నగర్ లోని సత్యనారాయణరెడ్డి భవన్లో నిర్వహించనున్న జాతీయ కౌన్సిల్ సమావేశాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి గ్యార నరేశ్, నగర అధ్యక్షుడు చైతన్య యాదవ్, ఓయూ అధ్యక్షుడు లెనిన్, కార్యదర్శి నెల్లి సత్య, నాయకులు భగత్, అశ్వన్, మధు, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# టీపీసీసీ అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలిపిన ఔటా ప్రతినిధులు

**నాచారం,ఫిబ్రవరి05,మన సాక్షి**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీలలో పనిచేస్తున్న ప్రొఫెసర్ల పదవీ విరమణ వయోపరిమితిని 65 సంవత్సరాలకు పెంచడం పట్ల ఉస్మానియా యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ ను ఉస్మానియా యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ యూజిసి మార్గదర్శకాల ప్రకారం విశ్వవిద్యాలయ ఉపాధ్యాయుల పదవీ విరమణ వయస్సును 60 నుండి 65 సంవత్సరాలకు పెంచడం వల్ల చాలా కాలంగా పెండింగ్లో ఉన్న డిమాండ్ ను పరిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఔటా జనరల్ సెక్రటరీ ప్రొఫెసర్ బి. సురేందర్ రెడ్డి, ఓయూ ప్రొఫెసర్ ఎన్. కిషన్, ప్రొఫెసర్ హరిసింగ్ నాయక్, ప్రొఫెసర్ వెంకటలక్ష్మి, ప్రొఫెసర్ రాములు, ప్రొఫెసర్ ప్రదద్, డాక్టర్ వివేకవర్ధన్, డాక్టర్ ఖలీల్, ప్రొఫెసర్ నాగరాజు, డాక్టర్ రాఘవేంద్ర శర్మ, డాక్టర్ శ్రీను నాయక్, డాక్టర్ ఫణీంద్ర, డాక్టర్ వి. కిరణ్, డాక్టర్ రామేశ్వర్, డాక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి: జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

## ఆపరేషన్ స్మైల్-11 కార్యక్రమంలో జిల్లాలో 66 మంది బాలలకు విముక్తి.

**నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 05 మనసాక్షి :-**



నారాయణపేట జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ స్మైల్-11 కార్యక్రమంలో జిల్లాల పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్, వివిధ శాఖల సమన్వయంతో ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం విజయవంతం గా ముగిసిందని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా పరిధిలో ఒక ఎస్.ఐ, నలుగురు సిబ్బందిని నియమించి టీం లు ఏర్పాటు చేసి ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలను గుర్తించి విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సంవత్సరం జనవరి 1 నుండి 31 వరకు ఆపరేషన్ స్మైల్-11 కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహించి 66 మంది బాల కార్మికులను పట్టుకోవడం జరిగిందనీ అందులో 47 బాలురు, 19 మంది బాలికలను పట్టుకొగా అందులో 18 మంది ఇతర రాష్ట్రాలకు చెందిన బాల కార్మికులు ఉన్నారనీ మొత్తం 02 కేసులు నమోదు చేసి 13 మంది బాలలను కార్మికులుగా పెట్టుకున్న యజమానులకు 74,000/- రూ. జరిమానా విధించడం జరిగిందన్నారు. బాల కార్మికులుగా ఉన్న పిల్లలకు మరియు తల్లిదండ్రులకు పాఠశాలలో చర్చే విధంగా కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది అని ఎస్పీ తెలిపారు. బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైనా ఉన్నదని, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు. బాలల హక్కులను, బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ఆపరేషన్ స్మైల్, మరియు ముస్కాన్ కార్యక్రమాలను నిరంతరం నిర్వహించడం జరుగుతుందనీ తెలిపారు. అలాగే ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్న, ఎక్కడైనా పనిచేసిన, తప్పిపోయిన వదిలివేయబడిన బాలల సమాచారం తెలిసిన వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 (చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్) వారికి మరియు డైల్ 100 కి కాల్ చేసి పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. బాలలను పనిలో పెట్టుకునే యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. పోలీసు శాఖతో కలిసి ఆపరేషన్ స్మైల్ విజయవంతం చేయడంలో కృషి చేసిన వివిధ శాఖల అధికారులను, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

# సైబర్ నేరాల, సైబర్ భద్రత పై అవగాహన కలిగి ఉండాలి

**జగిత్యాల,ఫిబ్రవరి5,(మన సాక్షి)**



సైబర్ జాగక్త దివాస్ అనే ప్రత్యేక కార్యక్రమం లో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాలమేరకు సైబర్ నేరాలు పై అవగాహన గురించి ప్రతి నెల మొదటి బుధవారం రోజున సైబర్ జాగక్త దివాస్ అనే ప్రత్యేక కార్యక్రమం జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలో వివిధ పాఠశాలల్లో ఉన్న విద్యార్థులకు, యువతకు, ప్రజలకు సైబర్ భద్రత , సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పోలీసుల ఆద్వర్యంలో వివిద పోలీస్ స్టేషన్ల పరిదిలో సైబర్ నేరాల నివారనే లక్ష్యం గా విద్యార్థులకు, యువతకు, ప్రజలకు సైబర్ క్రైంపై అవగాహన కల్పించడం జరిగింది. సైబర్ జాగక్త దివస్ అనే కార్యక్రమం ద్వారా ఈ రోజు సైబర్ భద్రత తో పాటు ప్రస్తుత%శీ% ఓ యల్ ఎక్స్ మోసాలు, అప్లికేషన్ ఫైల్ని ఉపయోగించి నకిలీ కస్టమర్ కేర్ మోసాలు, క్రిప్టో బిట్ కాయిన్ యం ఎల్ యం ఫ్రాడ్స్ పైన జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అదేవిధంగా వాట్సఅప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా ను పిల్లలు ఎక్కువ వాడుతున్నారు కాబట్టి వాటిని వాడేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తల్లిదండ్రులు పిల్లలకు సూచించాలి. ఈ యెక్క కార్యక్రమంలో నేర్చుకున్న విషయాల్ని ప్రతి ఒక్కరు మిగతా వారికి అవగాహన కల్పించాల్సి ఉంటుందని అన్నారు. ఉపాధ్యాయులు సైతం సైబర్ నేరాల నియంత్రణలో తమవంతు పాత్ర పోషించాల్సి ఉంటుంది. ఆన్లైన్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో అందరికీ అవగాహన తప్పనిసరి అన్నారు.

# కలువలతో శ్రీ లక్ష్మీ వల్లభుడి దర్శనం

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఫిబ్రవరి 5 మనసాక్షి**



దేవాదాయ ధర్మాదాయశాఖ ఆధ్వర్యంలోని ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర ఆలయంలో నిలిచిన లక్ష్మీనివాసుడికి కలవ పువ్వులతో అపురూప అలంకరణ చేసిన ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వేంకట రమణ చార్యులు. విశేషమైన మాఘమాసంలో విష్ణుమూర్తి కి ప్రీతికరమైన బుధవారం లక్ష్మీప్రదమైన గోమతి చక్రాల మాలతో, లక్ష్మి నివాసమైన కలువలు, ఎదపై వ్యూహ లక్ష్ములతో భక్తులకు దర్శన భాగ్యాన్ని అని గ్రహిస్తున్న శ్రీ లక్ష్మి వల్లభుడు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాద లు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు తులసి వెంకట రమణ చార్యులు, కొండపాక వేణు గోపాల చార్యులు, ఆలయ క్లర్క్ సుధాకర్, శ్రీవారి సేవ భక్త బృందం, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# బీసీ కుల గణన, ఎస్సీల వర్గీకరణ నిర్ణయాలు చరిత్రలో నిలిచిపోతాయి

## రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి భీంభరత్

**శంకర్‌పల్లి: ఫిబ్రవరి 05: (మన సాక్షి)**




మొన్న శాసనసభలో రెండు చరిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్న విషయం మనకు తెలిసిందే. ఎన్నో ఏళ్ళుగా పెండింగ్ లో ఉన్న బిసి కులఘననను, ఎస్సీల వర్గీకరణ విషయంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు చరిత్రలో నిలిచిపోతాయని రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి బీమ్ భరత్ అన్నారు. బుధవారం ఆమె పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ సమాజంలో రెండు ప్రధాన వర్గాలు బిసిలు, ఎస్సీలు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న కులఘనన, వర్గీకరణ కార్యక్రమాలు కార్యాచరణకు సిద్ధమయ్యాయి. ఈ నేపథ్యంలో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సూచన మేరకు అన్ని గ్రామాలలో, మండలాలలో, నియోజకవర్గాలలో పెద్ద ఎత్తున సంబరాలు చేయాలని పిలుపునిచ్చారు. సిఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఉప సంఘం చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, కో చైర్మన్ దామోదర్ రాజా నర్సింహా, సభ్యులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, సీతక్క, ఎంపీ మల్లు రవి లకు ధన్యవాదాలు తెలిపారు. కార్యకర్తలు, నాయకులు, బిసి, ఎస్సీ వర్గాలు కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని శ్రీజ్యోతి బీమ్ భరత్ కోరారు.

# ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి: కలెక్టర్ బి. సత్య ప్రసాద్

**జగిత్యాల, ఫిబ్రవరి5,(మన సాక్షి)**



జగిత్యాల జిల్లా కేంద్రంలో బుధవారం స్థానిక మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని సంబంధిత అధికారులతో కలెక్టర్ బి. సత్య ప్రసాద్ కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ చేసి ఆసుపత్రి రికార్డులను, పరిసరాలను పరిశీలించారు. ఓ పి . సేవలు, ఐపీ సేవలు, ల్యాబ్ రికార్డ్స్, ఐపీ, రికార్డ్స్ కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. డాక్టర్లు సమయ పాలన పాటించాలని కలెక్టర్ ఆదేశించారు. రోజుకు ఎన్ని ఓ.పి.లను చూస్తున్నారు. సైకాలజీకి సంబంధించిన వార్డును, పిడియాట్రిక్ వార్డు, ఎమర్జెన్సీ వార్డు, గర్భిణీలకు సంబంధించి ఎటువంటి వైద్య సేవలు అందిస్తున్నారు. నార్మల్ డెలివరీకి సంబంధించి ట్రీట్ మెంట్ ఎలా ఇస్తున్నారని అని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో పేషెంట్లకు శుభ్రమైన త్రాగునీరు అందిస్తున్నారా అని తెలుసుకున్నారు. అదే విధంగా పేషెంట్లకు సరఫరా చేసే ఆహారాన్ని నాణ్యమైనది అందిస్తున్నారా లేదా అని పరిశీలించారు. పేషెంట్లకు ఇబ్బంది కలుగకుండా వైద్య సేవలు కల్పించాలని సూచించారు. రోగులకు అన్ని రకాల చికిత్సలకు అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయా అని ఫార్మసీని పరిశీలించారు. అనంతరం ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి ఎప్పటికప్పుడు శానిటేషన్ చేయించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రాంగణంలో కొత్తగా నిర్మిస్తున్న 50 పడకల క్రిటికల్ కేర్ ను పరిశీలించి, నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. లిక్విడ్ మెడికల్ ఆక్సిజన్ ప్లాంట్ ప్లాట్ఫామ్ నిర్మాణం మంజూరు చేసి పనులను పరిశీలించారు. కలెక్టర్ వెంట జగిత్యాల ఆర్ డి ఓ మధుసుధన్, డా. ఏ. సుమన్ రావు, ఇన్-ఛార్జ్ మెడికల్ సూపరింటెండెంట్, డాక్టర్ యాకుబ్ పాషా, డిప్యూటీ రేసిడేంట్ మెడికల్ ఆఫీసర్, సి ఏ ఎస్ ఆర్ యం ఓ లు, వైద్యాధికారులు, ఆస్పత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు ఆదాయపన్ను మినహాయింపు గొప్ప విషయం: చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం



**శంకర్‌పల్లి: ఫిబ్రవరి 05: (మన సాక్షి):**

దేశంలోని పేదరిక నిర్మూలన కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ జనరంజకంగా ఉందని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కెఎస్.రత్నం అన్నారు. బుధవారం శంకర్‌పల్లి మండల కేంద్రంలో స్థానిక బీజేపీ నాయకులతో కలిసి ప్రధాన మంత్రి నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రత్నం మాట్లాడుతూ దేశంలోని ప్రజలందరికీ ఉపయోగపడేలా కేంద్ర ప్రభుత్వం 2025-26 బడ్జెట్ ను ప్రవేశపెట్టిందన్నారు. ఉద్యోగులకు రూ.12లక్షల వరకు ఆదాయపన్ను మినహాయింపు గొప్ప విషయమన్నారు. వచ్చే ఐదేళ్లలో ప్రపంచ ఆర్థికరంగంలో మనదేశం మూడో స్థానంలో నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పట్టణానికి చెందిన శ్రీకాంత్ చారి వారి అనుచరులు మాజీ ఎమ్మెల్యే సమక్షంలో బిజెపిలో చేరారు. పార్టీలో చేరిన వారికి మాజీ ఎమ్మెల్యే పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, ప్రతాపరెడ్డి, రాములు గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు లీలావతి బయానంద్, మున్సిపల్ అధ్యక్షులు దయాకర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు వాసుదేవ్ కన్నా, శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ నరసింహ, కృష్ణారెడ్డి, బీర్ల సురేష్, నరసింహారెడ్డి, పండిత్ రావు గౌడ్, వీరేందర్, ప్రవీణ్ కుమార్, మధుమోహన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, పాల్గొన్నారు.

# స్వామివారిని దర్శించుకున్న వివిధ రాష్ట్రాల డాక్టర్ల బృందం



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఫిబ్రవరి 5 మనసాక్షి**

కానాజిగూడా మరకత శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానం లోని స్వామివారికి బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలయ వ్యవస్థాపకులు కార్యనిర్వహకులు డాక్టర్ మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రత్యేకంగా ఈ దేవస్థానం గురించి తెలుసుకున్న డాక్టర్ల బృందం తిరుపతి, బెంగళూరు నుండి వచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. భూ దాన నిమిత్తం పదివేల నూట పదహారులు రూపాయలు అందజేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక మొత్తంలో భక్తులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించాలి

## ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్

**వెంకటాపురం జనవరి 5 మన సాక్షి**




వెంకటాపురం మండల కేంద్రంలో ప్రభుత్వ భూములు కాపాడాలని వెంకటాపురం మండల తహసిల్దార్ గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో 1/70 చట్టానికి విరుద్ధంగా ప్రభుత్వ భూమిని ఆక్రమించి వలస గిరిజన ఇతరులు బహుళ అంతస్తులు నిర్మించటమే కాకుండా క్రయా విక్రయాలు చేస్తూ 1/70 చట్టాన్ని ఉల్లంఘిస్తున్నారని మండిపడ్డారు. నూగురు(జి) సర్వే నెంబర్ 23/1సమగ్ర విచారణ జరిపి ప్రభుత్వ కార్యాలయాలకు ఉపయోగించాలని మండల తహసిల్దార్ ని కోరడం జరిగింది. వెంకటాపురం (జెడ్) సర్వేనెంబర్ 68,69 ఉన్న ప్రభుత్వ భూములకు ఎలాంటి పర్మిషన్ లేకుండా వలస గిరిజనేతరులు రాజకీయ నాయకుల, అధికారుల అండదండలతో విచ్చలవిడిగా పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న బహుళ అంతస్థుల భవనాలు నిర్మిస్తున్నారని ధ్వజంమెత్తారు. ప్రభుత్వ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసుల చట్టాలను కాపాడవలసిన ప్రజాప్రతినిధులు,అధికారులు గిరిజనేతరులకు కొమ్ము కాస్తున్నారని అన్నారు. మండల కేంద్రంలో ప్రభుత్వ భూములు కొన్న అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ వెంకటాపురం మండల అధ్యక్షులు తుర్స కృష్ణబాబు, ఉపాధ్యక్షులు తాటి రాంబాబు, బొగ్గుల రాజ్ కుమార్, వినోద్, అర్జున్, తాటి నాగరాజు పాల్గొన్నారు.

# ఆమెకు అదే అంతిమ 'వీడ్కోలు'

## నృత్యం చేస్తూ కుప్పకూలిన ఇంటర్ విద్యార్థిని

## టెన్త్ విద్యార్థుల ఫేర్వెల్ పార్టీలో విషాదం

**కురవి ఫిబ్రవరి 05 మన సాక్షి :**



పాఠశాల విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమంలో (ఫేర్వెల్ పార్టీ) ఒక విద్యార్థిని నృత్యం కుప్పకూలి ప్రాణాలు వదిలింది. మహబూబాబాద్ జిల్లా సీరోలు మండల కేంద్రంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల/కళాశాల (ఈఎం ఆర్ఎస్)లో మంగళవారం రాత్రి జరిగిన ఈ సంఘ టన వివరాలివి. సీరోలు ఈంఎఆర్ఎస్ పాఠశాల/కళాశాలలో పదో తరగతి విద్యార్థులకు ఫేర్వెల్ పార్టీ కోసం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిం చారు. డీజే సౌండ్ బాక్సును ఏర్పాటు చేశారు. ఇం దులో ఇంటర్ విద్యార్థినులు సైతం నృత్యాలు చేశారు. ఈ క్రమంలో మరిపెడ మండలం తానం చర్ల శివారు సపావట్ తండాకు చెందిన సీఈసీ మొదటి సంవత్సరం విద్యార్థిని సపావట్ రోజా (16).. వేదికపై నృత్యం చేస్తూ ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. వెంటనే తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులు రోజాను లేపేందుకు యత్నిం చారు. ఆమెను 108 వాహనంలో తరలిస్తున్న క్రమంలో ఈ ఎంటీ గాంధీ సీపీఆర్ చేశారు. చివరికి మహబూబాబాద్ జనరల్ ఆస్పత్రికి తరలించగా.. అప్పటికే చనిపోయినట్లు వైద్యులు నిర్ధారించారు. తల్లిదండ్రులు కుమార్తె మృతదేహంపై పడి గుండె లవిసేలా రోదించారు.

# వేసవిలో నీటి ఎద్దడి రాకుండా స్పెషల్ డ్రైవ్

**నడిగూడెం,ఫిబ్రవరి 05,మన సాక్షి :**



వేసవికాలంలో గ్రామాల్లో నీటి ఎద్దడి రాకుండా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ఇర్ఫాన్ తెలిపారు. బుధవారం మండలంలోని తెల్లబెల్లి,ఈకే పేట గ్రామాలలో మిషన్ భగీరథ ట్యాంక్,పైపులైన్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. స్పెషల్ డ్రైవ్ ద్వారా సమస్యలను గుర్తించి పరిష్కారం చేపట్టి వేసవిలో నీటి సమస్యలు లేకుండా చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో సయ్యద్ ఇమామ్,ఎంపీఓ విజయలక్ష్మి,గ్రామ స్పెషల్ ఆఫీసర్లు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శిలు లక్ష్మీ ప్రవళిక,శోభన్ బాబు మిషన్ భగీరథ సిబ్బంది వెంకన్న, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# శక్తి పీఠాన్ని సందర్శించిన లైన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ డి కోటేశ్వరరావు

**నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 05 మనసాక్షి :-**

జిల్లా కేంద్రంలోని శక్తిపీఠం మహా లక్ష్మీ అమ్మవారిని మరియు శక్తిపీఠం సురభి గోశాలను లైన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్. డి. కోటేశ్వరరావు బుధవారం సందర్శించారు. ఈ కార్యక్రమంలో శక్తిపీఠం వ్యవస్థాపకులు పూజ్యశ్రీ స్వామి శాంతానంద శక్తి పీఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గోశాల మరియు నిత్యాన్నదానము కార్యక్రమాలను గురించి లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డి కోటేశ్వరరావుకు వివరించారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ రీజియన్ చైర్ పర్సన్ అశోక్ కుమార్ యాదవ్ జోన్ చైర్మన్ గోపాలకృష్ణ, లయన్స్ క్లబ్ పట్టణ అధ్యక్షుడు రఘు బాబు, సెక్రటరీ మల్లేష్ గౌడ్, ట్రెజరర్ సంజీవరెడ్డి,గందె రవికాంత్, అరకంచి రవి, నారాయణ గౌడ్, షేర్ కృష్ణారెడ్డి, శీను తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ వర్గీకరణ చేపట్టటం కాంగ్రెస్ ప్రభుత్వ ఘనత

**ఖమ్మం బ్యూరో, ఫిబ్రవరి 5 మనసాక్షి:**




కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేపట్టడం చారిత్రాత్మకం మూడు దశాబ్దాల కాలంగా జరుగుతున్న ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో సమన్యాయం , సామాజిక న్యాయం ఉందని సుప్రీంకోర్టు తీర్పుకు అనుకూలంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణను అమలు చేయడం చారిత్రాత్మకమని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ కోటా రాంబాబు అన్నారు . ఖమ్మం ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ కోటా రాంబాబు మాట్లాడుతూ... ఎస్సీ , ఎస్టీ , బీసీ , అనగారిన వర్గాలకు చెందిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు . పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎస్సీలోని 59 ఉపకులాలకు దామాషా ప్రకారం సమన్యాయం , సామాజిక న్యాయంకోసం జరుగుతున్న పోరాటానికి మద్దతుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఎన్ని అవాంతరాలు ఎదురైనప్పటికీ ఎస్సీ వర్గీకరణను అమలు చేయడం చారిత్రాత్మకమన్నారు . ఏక్ సభ కమిషన్ జస్టిస్ షమీం అక్తర్ రిపోర్ట్, సబ్ కమిటీ సభ్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , దామోదర రాజనర్సింహ , పొన్నం ప్రభాకర్ , సీతక్కా సహకారంతో ఎస్సీ వర్గీకరణను చేపట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు . అదేవిధంగా వర్గీకరణ ఉద్యమంలో ఎంతోమంది అమరులయ్యారని , జైలు పాలయ్యారని అయినప్పటికీ ఉద్యమాన్ని ముందుకు నడిపి వర్గీకరణ విజయాన్ని ముద్దాడిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగన్నకు శిరస్సు వంచి నమస్కారం తెలియజేస్తున్నానన్నారు. ఎస్సీ వర్గీకరణలో మాదిగ, మాదిగ ఉపకులాలకు 9శాతం కాదు దామాషా ప్రకారం
11శాతం రిజర్వేషన్ ను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు . ఈ విలేకరుల సమావేశంలో
కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకులు వేల్పుల నరసింహారావు , నాయకులు ఎర్రగుట్ట రమేష్ , లంకా వెంకటేశ్వర్లు , ఊదగాని రంజిత్ , గుండ్ల రత్నబాబు , కనకం ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎన్.జి కళాశాల అధ్యాపకునికి డాక్టరేట్..!

**నల్లగొండ, ఫిబ్రవరి 05, మన సాక్షి:**




నాగార్జున ప్రభుత్వ కళాశాల, రాజనీతిశాస్త్ర విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న ఆదే మల్లేశంకు కాకతీయ విశ్వవిద్యాలయం డాక్టరేట్ ను ప్రదానం చేసినట్లు ప్రిన్సిపాల్ డా. సముద్రాల ఉపేందర్ తెలిపారు. కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ సిహెచ్ దినేష్ కుమార్ పర్యవేక్షణలో నేషనల్ బ్యాక్వర్డ్ క్లాసెస్ కమిషన్ ఆఫ్ ఇండియా ఏ స్టడీ ఆన్ ఇంప్లిమెంటేషన్ ఆఫ్ ఇట్స్ రికమండేషన్స్ ఇన్ తెలంగాణ స్టేట్" అనే అంశం పైన పరిశోధన సాధించి డాక్టరేట్ పట్టాను పొందినట్లు తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా, ఆత్మకూరు మండలం, రాయిపల్లి గ్రామానికి చెందిన మల్లేశం వ్యవసాయ కుటుంబానికి చెందిన లక్ష్మీ, వీరమల్లయ్య లకు జన్మించారు. మధ్యతరగతి జీవితమైనా కష్టపడి చదివి డాక్టరేట్ సాధించడం అభినందనీయమని ఉపేందర్ అన్నారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ డా. అంతటి శ్రీనివాస్, అకాడమిక్ కో ఆర్డినేటర్ డా. పరంగి రవికుమార్, పరీక్షల నియంత్రణాధికారి బి. నాగరాజు, అధ్యాపకులు డా. ప్రసన్నకుమార్, డా. వెల్దండి శ్రీధర్, ఎన్ సి సి ఆఫీసర్ సుధాకర్, డా. మునిస్వామి మరియు అధ్యాపక బృందం అభినందించారు.

# యూత్ ఫర్ సేవాతో ఎంఓయు

**నల్లగొండ, ఫిబ్రవరి 05, మన సాక్షి:**




నాగార్జున ప్రభుత్వ కళాశాల ఫిజిక్స్ డిపార్ట్మెంట్,యూత్ ఫర్ సేవ స్వచ్ఛంద సామాజిక సంస్థతో అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు ప్రిన్సిపాల్ డా. సముద్రాల ఉపేందర్ తెలిపారు. ఈ ఒప్పందం ప్రకారం యూత్ ఫర్ సేవ మరియు ఫిజిక్స్ డిపార్ట్మెంట్ సంయుక్తంగా సామాజిక సేవా కార్యక్రమాలు అయినటువంటి విద్యా వైద్యము , జీవనోపాధి మరియు పర్యావరణ కార్యక్రమాల పై సమాజ హితం కోసం పని చేయడం జరగనున్నది. ఇట్టి కార్యక్రమంలో యూత్ ఫర్ సేవా తెలంగాణ ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కోఆర్డినేటర్ సునీల్ సంస్థ దేశంలోని వివిధ ప్రాంతాలలో నిర్వర్తిస్తున్నటువంటి వివిధ రకాలైనటువంటి కార్యక్రమాల మీద విద్యార్థిని విద్యార్థులకు స్పష్టమైన అవగాహనను కలగజేస్తూ వారు కూడా తమ వంతు బాధ్యతగా సమాజంలో సేవా కార్యక్రమంలో పాల్గొనే విధంగా ఉన్ముకులను చేయడం జరిగింది. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల యొక్క విద్యా ప్రమాణాలను పెంచడం గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు ఆరోగ్యం పైన అవగాహన ఏర్పరచడము పట్టణ ప్రాంతాలలో పర్యావరణాన్ని పై అవగాహన కల్పించడం అదేవిధంగా లైవ్ లీవుడ్ అనగా జీవనోపాధిక గల
మార్గాలను తెలియజేయడం జరిగినది. కార్యక్రమం విన్న తర్వాత
అనేక మంది విద్యార్థులు స్వచ్ఛందంగా తమవంతుగా సేవా కార్యక్రమాలలో పాల్గొనడానికి ముందుకు రావడం చాలా హర్షనీయమైన విషయము
అని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అంతటి శ్రీనివాస్ మరియు ఫిజిక్స్ హెచ్ ఓ డి శ్రీనివాస్ రెడ్డి, యూత్ ఫర్ సేవా నల్లగొండ జిల్లా కోఆర్డినేటర్ స్వామి ఫిజిక్స్ విభాగం అధ్యాపకులు వెంకట్ రెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్ కు సన్మానం.

**నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 05 మనసాక్షి :-**



ఇటీవలే మక్తల్ పురపాలక నుండి బదిలీపై నారాయణపేట మున్సిపల్ కమిషనర్ గా వచ్చిన భోగేశ్వర్లు ను బుధవారం మున్సిపల్ కార్యాలయంలో నారాయణపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి. సలీం, జిల్లా వక్ఫ్ బోర్డ్ ప్రొటెక్షన్ కమిటీ సభ్యుడు అమీరుద్దీన్ అడ్వకేట్, మాజీ ఏజిపి సతీష్ గౌడ్ లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో కమిషనర్ ను సత్కరించారు.నారాయణపేట ఎమ్మెల్యే డా.చిట్టెం. పర్ణిక రెడ్డి నారాయణపేట మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొంచారని వాటి అమలుకు మరియు పట్టణ అభివృద్ధికి మున్సిపల్ శాఖ సిబ్బంది సహకారం అందించాలని ఈ సందర్భంగా కమిషనర్ ను కోరారు.

# శ్రీ కృష్ణా అవతారంలో భక్తులకు దర్శనం

**రామసముద్రం,ఫిబ్రవరి 05,మన సాక్షి:**



రామసముద్రం మండల కేంద్రంలో వెలసి ఉన్న శ్రీ లక్ష్మీ జనార్ధన స్వామి ఆలయంలో రథసప్తమి వేడుకలలో భాగంగా 2వ రోజు ఆలయ ప్రధాన అర్చకులు పార్థసారధి బటర్, కులశేఖర్ బటర్,ఉదయం శ్రీ వారిని సుప్రభాత సేవతో మేలుకొలుపు అంగరంగ వైభవంగా స్వామివారికి అభిషేకాలు,అర్చనలు,ఉంజల సేవ నిర్వహించి భక్తులకు దర్శనభాగం కల్పించారు.అనంతరం స్వామి వారు శ్రీకృష్ణా అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారిని చూసేందుకు భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. ఆలయఅర్చకులు స్వామిదర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ బ్రహ్మోత్సవాలు సందర్భంగా రాత్రి సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా భజన కార్యక్రమాలు నిర్వహించారు.

# వ్యవసాయ రంగానికి బడ్జెట్ పెంచాలి

**అఖిలపక్ష కార్మిక రైతు సంఘాల ఆధ్వర్యంలో నిరసన**

**ఖమ్మం బ్యూరో, ఫిబ్రవరి 5 మన సాక్షి:**




కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో వ్యవసాయ రంగానికి, అసంఘటిత రంగానికి కేటాయింపులు పెంచాలని అఖిల పక్ష కార్మిక, రైతు సంఘాలు డిమాండ్ చేశాయి. జాతీయ కార్మిక సంఘాలు, రైతు సంఘాలు సంయుక్తంగా ఇచ్చిన పిలుపులో భాగంగా ఖమ్మం అంబేడ్కర్ సెంటర్లో ఏఐటియుసి, సిఐటియు, ఐఎన్టియుసి, టియుసిఐ, ఐఎఫ్ టియు, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఐఎకెఎస్, ఏఐపికెఎస్, ఏఐపికెఎంఎస్, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమానికి ఏఐటియుసి ఖమ్మంజిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు అధ్యక్షత వహించగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు నున్నా నాగేశ్వరరావు, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండపర్తి గోవిందరావు. ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి శింగు నర్సింహారావు, ఐఎన్టియుసి జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు ఎండివై పాషా, టియుసిఐ జిల్లా నాయకులు సివై పుల్లయ్య, ఇఫ్టు జిల్లా కార్యదర్శి ఐ. వెంకన్న లు మాట్లాడుతూ 2025 26 ఆర్థిక సంవత్సరంలో మోడీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ కేవలం కార్పొరేట్ల పన్నులు తగ్గించి పెట్టుబడిదారుల ఆస్తులను పెంచి వారిని సంపన్నులుగా మార్చేలా ఉందన్నారు. సామాన్యులకు లాభం చేకూరేలా ఏ ఒక్క అంశం లేదన్నారు.రూ. 50,65 లక్షల కోట్ల బడ్జెట్లో వ్యవసాయ రంగానికి కేవలం 2.7 శాతం మేర రూ.1.32 లక్షల కోట్లు మాత్రమే కేటాయించారన్నారు. కార్యక్రమంలో ఏఐటియుసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కార్పొరేటర్ బిజి క్లెమెంట్, జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మి నారాయణ, ఐఎన్ టియుసి జిల్లా అధ్యక్షులు కొత్తా సీతారాములు, నగర అధ్యక్షులు నరాల నరేష్, నాయకులు పాల్వంచ కృష్ణ, సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విష్ణు, కళ్యాణం వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు వై. విక్రం, పి. రమ్య, ప్రగతిశీల
రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆవుల వెంకటేశ్వర్లు, తెలంగాణ రైతు
సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాదినేని రమేష్, బొంతు రాంబాబు, టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు కె. శ్రీనివాస్, వివిధ సంఘాల నాయకులు మెరుగు సత్యనారాయణ, పొన్నం వెంకటేశ్వరరావు, యర్రా శ్రీనివాసరావు, జానకిరాములు తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు అరెస్టులను ఖండిస్తున్నాం

**మంగపేట, ఫిబ్రవరి 05 మన సాక్షి**




ఎస్సీ వర్గీకరణ బిల్లును శాసనసభ శాసనమండలి ఉభయసాభలలో ఆమోదిం చిన దానికి వ్యతిరేకంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేసే కార్య క్రమంకు మాల మహా నాడు రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఈ రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేయకుండ మంగపేట మండలం తెలంగాణ మాల మహా నాడు నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టులు చేశారు.తెలంగాణ మాల మహా నాడు రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు చిటిమల్ల సమ్మయ్య మాట్లా డుతూ దళితుల ఐక్యతకోసం 20% రిజర్వే షన్లను పెంచాలని డిమాండ్ చేస్తు రాష్ట్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను దగ్ధం చేయకుండా ముందస్తు అరెస్టు చేయడం అప్రజా స్వామికం అని అన్నారు.ముందస్తు అరెస్టు అయిన వారిలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు కర్రీ శ్యాంబాబు, నాయకులు జానపట్ల జయరాజు, కర్రీ శ్రీను, బియ్యం శ్రీను, కూకట్ల శ్రీను, ఉన్నారు.

## బైక్ చోరీకి పాల్పడ్డ నలుగురు యువకులు

**నెలకొండపల్లి, ఫిబ్రవరి 5 మన సాక్షి :**



నెలకొండపల్లి మండలంలో గత కొన్ని రోజులుగా బైక్ వరుస దొంగతనాలు జరగడం మండలంలో కలకలం రేపింది. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం... మంగాపురం తండా (చిన్నతండ) నాచేపల్లి గ్రామాలకు చెందిన పలువురు యువకులు మత్తు పదార్థాలు, చెడు అలవాట్లుకు బానిసలై వరుస బైక్ చోరీలకు పాల్పడ్డారని తెలిపారు. వారి దగ్గర నుండి మూడు బైకులు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. ఇకనైనా గంజాయి మత్తు పదార్థాలకు యువకులు దూరంగా ఉండాలని సూచించారు. గంజాయి విక్రయించిన సేవించిన మాకు సమాచారం ఇవ్వాలని వారి పేర్లు రహస్యంగా ఉంచుతామని తెలిపారు.

# బైక్ ను ఢీకొట్టిన స్కూల్ బస్సు

**విద్యార్థి మృతి, ఒకరికి తీవ్ర గాయాలు**

**శంకర్పల్లి: ఫిబ్రవరి 05: (మన సాక్షి):**



స్కూల్ బస్ ను బైక్ ఢీకొని ఒకరు మృతి, ఒకరు తీవ్ర గాయాలైన ఘటన మోకిల పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం రాత్రి జరిగింది. సిఐ వీరబాబు గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం శంకర్పల్లి మండల పరిధిలోని దొంతాన్ పల్లి గ్రామ శివారులో గల ఐబీఎస్ కాలేజీలో విజయవాడకు చెందిన బొడ్డు శ్రీ హర్ష (19), ఉప్పల్ కు చెందిన హర్ష నందన్ వేదాంతం (19) ఇద్దరు క్లాస్మేట్స్. ఇద్దరు విద్యార్థులు మోకిల తండాలో అద్దె గదిలో ఉంటున్నారు. కాలేజీ అయిపోయాక ఇద్దరు విద్యార్థులు బైక్ పై మోకిల నుండి మోకిల తండా కు వెళ్తుండగా ఎదురుగా వస్తున్న ఓ ప్రైవేట్ స్కూల్ బస్సు ను ఢీకొని శ్రీ హర్ష అక్కడికక్కడే మృతిచెందాడు. పోలీసులు శ్రీహర్ష మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. హర్ష నందన్ తీవ్ర గాయాలతో శంకర్పల్లిలోని గాయత్రి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

# సుప్రీం తీర్పుపైనే బిఆర్ఎస్ ఆశలు !

పార్టీలు మారడం తప్పే...ఒకపార్టీ నుంచి గెలిచిన వారు మరో పార్టీలోకి మారడం అన్నది సర్వసాధారణం అయ్యింది. రాజ్యంగం ప్రకారం కఠిన నిబంధనలు లేకపోవడంతో జంపింగ్ జిలానీలు ఉండనే ఉంటున్నారు. అధికారంలో ఉన్న పార్టీకి సహజంగానే దుంకేస్తున్నారు. ఇంతకాలంగా ఇది నడుస్తూనే ఉంది. తాజాగా తెలంగాణలో పదిమంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ కండువా కప్పుకోవడంతో లొల్లి మొదలయ్యింది. దీనిపై బిఆర్ఎస్ పోరాడుతూనే ఉంది. చివరకు సుప్రీంలో కేసు వేసింది. ఇంతకాలం ఎందుకు చర్య తీసుకో లేదని తాజాగా సుప్రీం ప్రశ్నించడంతో తెలంగాణ అసెంబ్లీ కార్యదర్శి ఆ పదిమందికి నోటీసులు ఇచ్చారు. లిఖిత పూర్వక సమాధానం ఇవ్వాలన్నారు. ఇదంతా ఒక ఎత్తయితే గతంలో ఎమ్మెల్యేను గంపగుత్తగా పార్టీలో చేర్చుకుని కాంగ్రెస్, టిడిపి, సిపిఐలను దెబ్బకొట్టిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీది. తెలంగాణ పునరేకీకరణ పేరుతో నిస్సిగ్గుగా ఎమ్మెల్యేలను గోడదాటించారు. ఆనాడు వారి చేసివుండకపోయి వుంటే..ఇవాళ బిఆర్ఎస్ వాదనకు బలం ఉండేది. నిజాయితీ ఉండేది. కానీ తొమ్మిదన్నరేళ్ల పాలనలో చేయని అరాచకం లేదు. తెలంగాణ రావడం ఆ కుటుంబం కోసమే అన్నట్లుగా పాలన సాగించారు. ఇష్టం వచ్చినట్లుగా అప్పులు చేసి, అభివృద్ధి ముసుగేశారు. దాదాపు 7 లక్షల కోట్లు అప్పులుచేసిన పెద్దాయన ఇప్పుడు అసెంబ్లీ మొహం చూడడం లేదు. ఫామ్హౌజ్ వీడి బయటకు రావడం లేదు. కేవలం ఆయన కొడుకు, కూతురు, అల్లుడు మాత్రమే రాజకీయాలు నడుపుతున్నారు. అసెంబ్లీలో కూడా అబద్దాలు చెప్పడం అలవాటు చేసుకున్నారు. ఏడాది కాంగ్రెస్ పాలనపై దుమ్మెత్తి పోస్తున్నారు. ఉప ఎన్నికలకు సిద్దంగా ఉండండి అంటూ కెటిఆర్ పార్టీ శ్రేణులకు లీకులు ఇస్తున్నారు. తెలంగాణలో అధికారం కోల్పోయిన బిఆర్ఎస్, తరవాత పార్లమెంట్ ఎన్నికల్లో పూర్తిగా చతికిల పడ్డది. విజయం సాధించక పోవడంతో పలువురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. పదిమంది పోయారనని సరిపెట్టుకోవడానికి కూడా లేదు. గతంలో టిఆర్ఎస్ ఆడిన విధంగానే కాంగ్రెస్ కూడగా పాచికలు వేస్తోంది. బిఆర్ఎస్ను బొందపెట్టడమే లక్ష్యంగా కాంగ్రెస్, బిజెపిలు పావులు కదుపుతున్నాయి. ఎందుకంటే ఇప్పటికే అనేకమంది బిఆర్ఎస్ను వీడి అధికార కాంగ్రెస్లో చేరుతున్నారు. ఎమ్మెల్యేలు జారుకుంటున్నారు. అధికారంలో లేకున్నా ఎపిలో విపక్షంగా టిడిపి ఉన్నా బలంగా నిలబడి తిరిగి అధికారం దక్కించుకుంది. అక్కడ జగన్ ఎన్ని విధాలుగా వేధించినా నేతలు, కార్యకర్తలు టిడిపిని వీడలేదు. కానీ బిఆర్ఎస్లో అంతర్గత ప్రజాస్వామ్యం లేదు. ఒక కటుఉంబం చేతిలో పార్టీ ఉండిపోయింది. పదేళ్లు అధికారంలో ఉన్నా కుటుంబ పాలన వల్ల బిఆర్ఎస్ అధికారం కోల్పోయింది. అనేక అక్రమాలను మూటకట్టుకుంది. అవే ఇప్పుడు యమపాశాలై వెన్నాడుతున్నాయి. ఓటమి తరవాత ఇక్కడ బిఆర్ఎస్, ఎపిలో వైసిపి ఒకే తరహా డ్రామాలు ఆడుతున్నాయి. ఎమ్మెల్యేలను లేదా ఎంపిలను లేదా క్షేత్రస్థాయిలో క్యాడర్ను చేర్చుకోవడంలో తెలంగాణలో పోటీ కేవలం కాంగ్రెస్, బిజెపిల మధ్యనే ఉంది. ఈ రెండు పార్టీలు ఆధిపత్యం లక్ష్యంగా పెట్టుకుని పోరాడుతున్నాయి. దీంతో విపక్ష బిఆర్ఎస్లో చేరేందుకు ఎవరు కూడా ముందుకు రావడం లేదు. పదేళ్లు అధికారంలో ఉన్న పార్టీ ఇంతగా ప్రజల్లో ఆదరణ కోల్పోవడం కేవలం బిఆర్ఎస్లో మాత్రమే కనిపిస్తోంది. ఈ క్రమంలో వచ్చే స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ అత్యధిక సర్పంచ్ సీట్లు గెలిస్తేనే రాజకీయంగా నిలుస్తుంది. అందుకే మైండ్ గేమ్ ఆడుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్యంగా బీఆర్ఎస్ చతికిల బడటం, కాళేశ్వరం ప్రాజెక్టుపై జరుగు తున్న విచారణ, ఎమ్మెల్సీ కవిత మద్యం కుంభకోణంలో జైలుకు వెళ్లడం, ముఖ్యనేతలు అనుకున్న వారంతా కారు దిగి హస్తం పార్టీలోకో, బీజేపీ గూటికో చేరడం వంటి పరిణామాలతో గులాబీ పార్టీ ఉక్కిరి
బిక్కిరి అవుతోంది. దీంతో పార్టీ క్యాడర్లో జోష్ నింపేందుకు కేటిఆర్ నిత్యం ఏదో ఒక విధంగా అబద్దాల ప్రచారం అందుకున్నారు. తమ పదేళ్లలో చేయలేని పనులను ఇప్పుడు ప్రస్తావిస్తున్నారు. తమ దోపిడీ రాజ్యాన్ని ప్రజలు మరచి పోయేందుకు డ్రామాలు ఆడుతున్నారు. ఈ క్రమంలో పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయించేందుకు సుప్రీంలో కేసు వేసి పోరాడుతున్నారు. పార్టీ మారడం నైతికంగా తప్పే. సుప్రీం దీనిని గుర్తించి తీర్పును ఇస్తే వచ్చే తరాలకు ఇది..ఓ గుణపాఠం కానుంది. ఇదంతా రానున్న వారం రోజుల్లో తేలుతుందా అన్నది చూడాలి. ఇకపోతే అసెంబ్లీ సమావేశాలకు ఇక్కడ కెసిఆర్, అక్కడ జగన్ హాజరు కావడం లేదు.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.